అమృతాంజనము
అన్ని నొప్పులకు
60 సంవత్సరములుగా పేరొందినది!

ఆంధ్రపత్రిక

ఎల్లప్పుడూ వాడండి.
కనిరాజ్ ఎస్. ఎస్. సేన్ వారి
"సిద్ధ మకరధ్వజ"
అసాధ్యమైన ఆయుర్వేదమందు. సర్వరోగములను నివారించుటకు, స్వస్థత చేకూర్చుటకు చక్కని టానిక్. వరముల బలహీనత, నిస్సత్తువ, బుద్ధి మాంద్యం, ఇతరరోగములకు బాగాపనిచేస్తుంది
కనిరాజ్
ఎస్ ఎస్. సేన్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
18/1, 19, లోయర్ చితపూర్ రోడ్, కలకత్తా-1

THE ANDHRA PATRIKA - MADRAS. సంపుటం 43. సంచిక 161 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO బుధవారం 12-9-1956 Reg. No. M. 11186 పేజీలు 1 అణా

భారతప్రభుత్వం చేవస్త్రాలధరలప్రకటన

సురావర్ది ప్రధానిగా పాక్ మంత్రివర్గం

అధ్యక్షుని ఆహ్వానానికి మహమ్మదాలీ నిరాకరణ

కరాచీ, సెప్టెంబరు 11 : మంత్రివర్గం ఏర్పాటు చేయమని పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ ఇస్కందర్ మీర్జా సంపిన ఆహ్వానాన్ని అవామీలీగ్ నాయకుడు శ్రీ సురవర్దీ అంగీకరించారు. తిరిగి ప్రధాని పదవిని స్వీకరించవలసినదన్న శ్రీ మీర్జా అభ్యర్థనను శ్రీ మహమ్మదాలీ నిరాకరించారు.

అధ్యక్షుని ఆహ్వానానికి ఆమోదం తెలిపిన శ్రీ సురవర్దీ మిశ్రమ మంత్రివర్గ నిర్మాణ విషయమై ఇతర పక్షాలవారితో సంప్రదింపులు జరుపుతున్నారు.

మంత్రివర్గం ఏర్పాటు చేయడానికి శ్రీ మహమ్మదాలీ విముఖత్వం తెలిపిన తర్వాతనే, అధ్యక్షుడు శ్రీ మీర్జా అవామీలీగ్ నాయకుని ఆహ్వానించారు. ఇంతవరకూ జాతీయ శాసనసభలో అవామీలీగ్ ప్రతిపక్షంగా వ్యవహరించింది.

కేంద్రంలో సుస్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పరచగల వన్న ఆశను శ్రీ సురవర్దీ వ్యక్తంచేశారు. నూతన ప్రభుత్వం అవలంబించబోయే విదేశాంగవిధాన విషయం గురించి అడిగిన ప్రశ్నకు ఇప్పుడు జవాబు చెప్పజాలనని ఆయన సమాధానం చెప్పారు.

రాష్ట్రమంత్రివర్గంలో ఏయే స్థానాలు చేరతాయి అన్న ప్రశ్నకు ఇలా జవాబుచెప్పారు. "ఎవ్వరెవ్వరు మంత్రులు కావడానికి నేను సిద్ధంగా ఉన్నాను. ఇదివరలో నేను [illegible] విధానాలనే ఇప్పుడూ అవలంబిస్తాను. [illegible] సెల [illegible] ముఖ్య [illegible] కలిపి [illegible] జరుగుతాయి. [illegible] శ్రీ సురవర్దీ [illegible] తగినంగా [illegible] వర్గంతో సందర్భంలో [illegible] బహిరంగసభలో శ్రీ సురవర్దీ ఉపన్యసిస్తారు.

అధ్యక్ష భవనంనుంచి వెలువడిన ప్రకటనలో ఇలా ఉంది: "ప్రధాన మంత్రిపదవిని తిరిగి స్వీకరించవలసినంపని అధ్యక్షుడు శ్రీమహమ్మదాలీని కోరారు. దీనికి కారణం ఏమంటే - జాతీయ శాసనసభలో అత్యధికులు తమను సమర్థిస్తున్నారని శ్రీ మహమ్మదాలీ ప్రకటించారు. కాని ఇందుకు ఆయన అంగీకరించలేదు. అందువల్ల మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయడంలో సహాయంచేయవలసిందని అధ్యక్షుడు శ్రీ సురవర్దీని కోరారు. ఈ సమయంలో జోక్యానికి శ్రీ మహమ్మదాలీ చేసిన మహత్తర పేరకు అధ్యక్షుడు కృతజ్ఞత తెలియజేస్తున్నారు. పాకిస్తాన్ అనుంగుపుత్రుడైన శ్రీ మహమ్మదాలీని జాతి ఎన్నటికీ మరువలేమనే నా ప్రగాఢ విశ్వాసం."

అధ్యక్షుడు పంపిన ఆహ్వానానికీ, మంత్రివర్గ సభ్యులు, శాసన సభ్యులు, ప్రజలు చూపిన ఆదరాభిమానాలకు శ్రీ మహమ్మదాలీ కృతజ్ఞత తెలిపారు. పాకిస్తాన్ దేశక్షేమాన్నే సదా ఆకాంక్షిస్తానని ఆయన తెలిపారు.

ప్రజాస్వామ్యానికి న్యాయం కలిగింది

జాతీయ శాసనసభలో ప్రతిపక్ష నాయకుడైన శ్రీ సురవర్దీని మంత్రివర్గం ఏర్పాటుచేయమని శ్రీ మీర్జా పంపిన ఆహ్వానానికి తొట్టు పాకిస్తాన్‌లో హర్షం వెలిబుచ్చారు. దేశంలో రాజకీయ వాతావరణం అల్లకల్లోలంగా ఉన్న పరిస్థితిలో ప్రజాస్వామ్య మార్గాలకు న్యాయం కలిగినందని ఇక్కడి వారుకులు అన్నారు.

ఈపరిస్థితిని దేశం ఎంతోకాలంగానో ఆకాంక్షిస్తోందని తొట్టు పాకిస్తాన్ ముఖ్యమంత్రి శ్రీ అతిఖార్ రహమాన్ ఖాన్ అన్నారు.

కాంగ్రెసు పక్ష పార్లమెంటు పక్షనేత శ్రీ బసంత్ కుమార్ దాస్ ఎలాంటి వ్యాఖ్యానం చేయలేదు. సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పరచి, విదేశాంగవిధానంలో తగు మార్పులు తీసికొని రావలసిన అవసరాన్ని మంత్రి శ్రీ మహమ్మద్ అలీ అన్నారు.

పాకిస్తాన్ తటస్థ విధానాన్ని అవలంబించి శాంతిపాపనకు కృషిచేయాలని,

4 వ పేజీ 5 వ కాలం చూడుడు

బొంబాయి ద్విభాషా రాష్ట్ర నిర్మాణం

ఉన్నతాధికారుల సమావేశం

బొంబాయి, సెప్టెంబర్ 10: బొంబాయి ద్విభాషా రాష్ట్ర నిర్మాణం మూలంగా ఉత్పన్నం అయ్యే వివిధ అంశాలను పరిష్కరించేందుకు, మధ్యప్రదేశ్, సౌరాష్ట్ర, హైదరాబాదు, కచ్చి, బొంబాయి ప్రభుత్వ ఉన్నతాధికారులు యివాళ సమావేశమై ఎనిమిది అంశాలుగల ఒక కార్యక్రమాన్ని తయారు చేశారు.

ఈ నాలుగు రాష్ట్రాల మంత్రులు రేపు యిక్కడ సమావేశమై, యీ ప్రణాళికను చర్చిస్తారు. పరస్పరం యీ రాష్ట్రాల మధ్య పంపిణీ కావలసి ఉన్న వివిధ ప్రాంతాలు, ప్రభుత్వ పత్రాలు, ఉద్యోగుల విడిపోకి సంబంధించిన కార్యక్రమాన్ని సాధ్యమైనంత త్వరగా పాటించడానికి అధికారులు సూచించిన విధానాలను మంత్రులు పరిశీలిస్తారు.

బొంబాయి ముఖ్య కార్యదర్శి శ్రీ యం. డి. భన్సాలీ, ఆదిత్యరంగీకళాశాల కార్యదర్శి శ్రీ డి. యస్. జోషీ, ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ వి. టి. దహేజియా, సౌరాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శ్రీ ఈ. ఈశ్వరన్, హైదరాబాదు ముఖ్య కార్యదర్శి శ్రీ పి. వి. ఆర్. రావు, మధ్య ప్రదేశ్ రెవన్యూ బోర్డు సభ్యుడు శ్రీ పి. యస్. కాలే, కచ్చి చీఫ్ కమిషనర్ శ్రీ ఎస్. ఏ. ఘట్టే, యీ సమావేశంలో పాల్గొన్నారు.

తెనాలి మురుగు పారుదల పథకం

కర్నూలు, సెప్టెంబరు 11 : క్రితం పాయిత్రం మంత్రివర్గ ఆర్థిక స్థాయీ సంఘం ముఖ్యమంత్రి అధ్యక్షతన సమావేశమై తెనాలి మురుగు పారుదల పథకం అమలు జరపడానికి సాంకేతిక సంబంధమైన మంజూరు యిచ్చారు.

ఈపథకం అమలు జరపడానికి రు 52 లక్షలు ఖర్చవుతుందని అంచనా. గనులపైన, ఖనిజాలపైన, ప్రభుత్వానికి చెల్లే వజరాలా (రాయల్టీ)లో లోటు లేకుండా, గట్టిగా కనిపెట్టి చూచేందుకు, యిద్దరు డిప్యూటీ కలెక్టర్లను, 9 మంది రెవెన్యూ ఇన్‌స్పెక్టరును, 11 మంది జవానును, చాకీదార్లను నియమించడానికి అనుమతియిచ్చారు. ఈ ఇద్దరు డిప్యూటీ కలెక్టర్లలో ఒకరిని నెల్లూరు జిల్లా మాంగనీసు గనుల ప్రాంతంలో నియమిస్తారు.

అడవుల ప్రాంతంలో సరిహద్దుల నిర్ణయానికి ప్రత్యేక సిబ్బందిని నియమించడానికి కూడా, స్థాయీ సంఘం మంజూరుచేశారు.

కర్నూలు, సెప్టెంబరు 11: ప్రజారోగ్యశాఖ డైరెక్టరుగా డా॥ జి. సి. యస్. నాయుడును నియమించారు. శ్రీ దిగవల్లి సుబ్బారావు చనిపోయినదిలగాయితు, ఆపదవిని శ్రీ నాయుడే నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం ఇప్పుడు భర్తీ చేసింది.

అక్రమ వ్యాపారులకు విరుగుడుగా నిర్ణయం

పత్రికలలో వివరాలు వెల్లడి చేస్తూ ఉండాలని సంకల్పం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11 : రకరకాల వస్త్రం చిల్లర అమ్మకానికి సరసమైన ధరలను నిర్ణయించి, ప్రభుత్వం ఎప్పటికప్పుడు ప్రజలకు సమాచారం నిమిత్తం ప్రకటిస్తూ ఉంటుందని, ఆర్థికశాఖ తెలియపరిచింది.

ఈవిధంగా వస్త్రం అమ్మకంలో అక్రమంగా వ్యాపారులు లాభార్జన చెయ్యకుండా నివారించాలని ప్రభుత్వం ఉద్దేశం.

ముఖ్యమైన ఇంగ్లీషు, దేశీయభాషా పత్రికల్లో ప్రకటనలద్వారా, ఈ ధరలను తెలియపరుస్తూ ఉంటారు.

అయితే అన్నిరకాల గుడ్డలకీ ధరలను ప్రభుత్వం ఇవ్వలేకపోవచ్చు. కాని వీయేరకాల వస్త్రానికి ఏధరలు సరసమో ప్రజలు నిర్ణయించుకోడానికి వీలుగా వీలైన రకాల ధరలను ప్రకటిస్తారు.

పత్తిరవద్ద మొదలు పెట్టి, గుడ్డ తయారీవరకూ ఖర్చులు, న్యాయమైన లాభాలు అన్నీ అంచనావేసి, విదేశీ వ్యాపార సుంకీ సంఘం అనుసరించే పద్ధతిప్రకారం అమ్మకపు ధరలను ప్రభుత్వం నిర్ణయిస్తుంది.

రెండేళ్లికిందటవరకూ వస్త్రంపై ధరలు ముద్రించినప్పుడు ఇదే పద్ధతిలో ధరలు నిర్ణయించారట.

ఇటీవల అనవసరంగా, మితిమీరి వస్త్రం ధరలు పెరిగిపోయాయని ప్రభుత్వం అభిప్రాయపడింది.

దసరా ఉత్సవాల మూలంగా బంటనే తూర్పు ప్రాంతాల కోసం ధరలు నిర్ణయిస్తున్నారనీ, అపైన ఇతర ప్రాంతాలకుకూడా నిర్ణయిస్తారనీ ఆర్థికశాఖ ప్రకటించింది.

అదనపు ఎక్సైజు సుంకాలు

మిల్లు యజమానుల సంఘం సిఫార్సు

బొంబాయి, సెప్టెంబరు 10 : వస్త్రాల మిల్లుల యజమానులు తమ ఖాతాదారులతో కలసి కొరి పనం వాటాలు వేసుకొని వస్త్రాలపై ప్రభుత్వం అదనంగా విధించిన ఎక్సైజు సుంకాలను భరించి ప్రజలపై వాటిభారం పడకుండా చెయ్యాలని మిల్లుయజమానుల సంఘం సిఫార్సు చేసింది.

యజమానులు లోగడచేసుకొన్న ఒప్పందాల పనుపరించి గతిమాసంలో విడుదల చెయ్యవలసిన వస్త్రాలను ఇప్పుడు చేస్తున్నప్పటికీ ఈ నిర్ణయాన్ను పాటించాలని సంఘంకోరింది.

అక్టోబరు 15 లోగానే నాయకుని ఎన్నిక

హైదరాబాదులో తరుకుగా సన్నాహాలు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 11 : ఆంధ్రప్రదేశ్ నాయకునిఎన్నికకు జరిగే సంయుక్త శాసనసభ్యుల సమావేశం హైదరాబాదులో అక్టోబరు 15 లోగా పూర్తికాగలదని తెలుస్తోంది.

అక్టోబరు 15 నాటికి హైదరాబాదు ముఖ్యమంత్రి ప్రస్తుతం ఉంటున్న పామంజిల్ భవనాన్ని ఖాళీ చేస్తారు. ఈ భవనాన్ని ఆంధ్రప్రదేశ్ రాజధానిగా నిర్ణయించారు. దీని మరమ్మతులను నవంబరు 1 నాటికి పూర్తిచేస్తారు.

ఆంధ్రప్రదేశ్ నాయకుని ఎన్నిక విషయంలో పలురకాల అభిప్రాయాలున్నాయి. కొంతమంది ఆంధ్ర ముఖ్యమంత్రే నూతనరాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండాలనీ, మరికొంతమంది శ్రీరామ కృష్ణారావుగారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉండాలనీ, ఇంకా కొంతమంది శ్రీ తెత్తివాయకుని ఎన్నుకోవాలనీ అంటున్నారు. రామకృష్ణరావుగారే ముఖ్యమంత్రిగా ఉన్నట్లయితే ప్రస్తుత సమస్యలు కొన్ని సులభంగా పరిష్కారం కావగలవని భావిస్తున్నారు. ఐతే, నాయకుని ఎన్నిక ఏకగ్రీవంగా జరగాలని ప్రయత్నాలు సాగుతున్నాయి. అక్టోబరు 15 నాటికి నాయకుని ఎన్నిక పూర్తి అవుతుంది.

హైదరాబాదులో భవనాలు

హైదరాబాదు ఎచివాలయ భవనంపై అంతస్తులు లేస్తున్నాయి. అవసర భవనాల కార్యక్రమం వచ్చేనెలలో ప్రారంభం అవుతుంది. సిబ్బందికి కార్యాలయాలకు కొనబడిన గృహసదుపాయాలను ఆంధ్ర ప్రభుత్వ ప్రత్యేకోద్యోగి శ్రీ సి. వరసింహం, ఉపకార్యదర్శి శ్రీ కె. రామమూర్తి, హైదరాబాదు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ ఆలీ అస్గర్ గృహనిర్మాణ ఉద్యోగి శ్రీ హరి ప్రసాద్, నిర్ణయం చేస్తున్నారు.

నగరంలో ఉన్న సుమారు ఇరవై ప్రాంతీయ కార్యాలయాలను జిల్లాలోని ఇతర స్థలాలకు తరలించవలసిందిగా ఉత్తర్వులు వచ్చాయి. ప్రస్తుతం ఆర్థికశాఖ భవనంలో ఉన్న శ్రీ వరసింహం కార్యాలయాన్ని పచివాలయానికి ఎదురుగా ఉన్న సాపూర్ వాడిలో ఏర్పాటు చేస్తున్నారు. భవనాల విషయంలో శ్రీ వరసింహం ఈ నెల 15 వ తేదీకి ఆంధ్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తారు.

ఉద్యోగులకు ఇళ్లు

నవంబర్ నగరంలో తక్షణం 1050 గృహాలు సిద్ధంగా ఉన్నాయి. అనవసరంగా 2 వందల భవనాలను ఇంకా కేటాయించలేదు. కేంద్రానికి వ్రాయాలి. నగర అభివృద్ధి సంఘం నిర్మించిన 350 గృహాలను ఉద్యోగులకు కేటాయిస్తారని కూడా తెలుస్తోంది.

ప్రస్తుతం హైదరాబాదులో ఉండి శాసనాల సమన్వయ కృషి చేస్తున్న ఆంధ్ర ప్రభుత్వ వ్యాయశాఖ ఉపకార్యదర్శి శ్రీ వెంకటాచలపతి ఆంధ్ర ప్రభుత్వానికి త్వరలోనే నివేదిక సమర్పిస్తారు.

ఆంధ్రప్రదేశ్‌కు శ్రీ అమంచర్ల రామమూర్తిని తెలంగాణా నియమిస్తారనీ కొన్నాళ్ళుగా వదంతులు నియమిస్తారని నమ్మకంగా తెలుస్తోంది.

విశ్వనాథునిఆలయం

పరిసరాల బాగుసేతకు పథకం

కాశీ, సెప్టెంబరు 10 : విశ్వనాథుని ఆలయంపరిసరాలలో 110 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా ఒక విశాలమైన పేటను నిర్మించేందుకు రాష్ట్రప్రభుత్వం ఒక పథకాన్ని తయారుచేస్తోందనీ, త్వరలోనే దాన్ని ప్రజాభిప్రాయ సేకరణకోసం ప్రకటిస్తారనీ, సమాచారశాఖామంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠీ వెల్లడించారు.

తంతితపాలా ఉద్యోగి సంపాదనకటుకు

గుడ్డిసంతకాల ఫలితం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

కర్నూలు, సెప్టెంబరు 11: క్రింది ఉద్యోగి ఏకాగితం పంపుతే ఆకాగితం మీద పై ఉద్యోగి నమ్మకంతో గుడ్డిగా సంతకంపెట్టటం, పైనుంచి ఏదైనా కాగితంవస్తే మధ్యలో ఏమైనా జరిగిందా అని ఆలోచన అయినా చేయకుండా క్రిందివారు దానిని స్వీకరించడం మామూలే—ప్రతిప్రభుత్వ శాఖలలోనూ ప్రతినిత్యమూ జరిగేపనే. ఇల్లా నమ్మకంగా సాగే వ్యవహారంలో, పొరపాటుగానో లేకబుద్ధి (ఎవరిదో!) పూర్వకంగానో, ఏదో పెద్దతప్పు పాకిపోతుంది. అట్లాంటి ఒకతప్పు ఆంధ్ర తంతితపాలాశాఖలో కనపడింది.

నరసాపురంనుంచి ఒక మతప్రచార సంస్థ, తనకు విరాళాలు కావాలని అమెరికాకు విజ్ఞాపనలు పంపుకుంది. ఆ విజ్ఞాపన ఈ తీరులో, ఒకఉత్తరం స్థానంలో తక్కువ పొడవుగువల్ల, అడుగుకు చేరక, తిరిగి వచ్చింది. ఇట్లా తక్కువ చీటీలు అతికించిన ఉత్తరాలను పొడవుగా చేయాలని హెచ్చరిక చేస్తూ ఆ ఉత్తరాన్ని ఆంధ్ర తంతితపాలా డైరెక్టరు కార్యాలయానికి పంపించారు. తపాలా సిబ్బంది ఈ హెచ్చరికను గమనించాలని ఒక ఉత్తరమును కలిపి, కార్యాలయం అధికారులు ఆ పొంపులు తక్కువ ఉత్తరాన్ని శాఖా కార్యాలయానకు పంపించారు.

అది అన్నిశాఖా కార్యాలయాల్లో ప్రధానోద్యోగుల పంతికొలతో పంచారంగిస్తూ వచ్చింది. ప్రతి శాఖాధిపతి దానికైన ఒక పంతికొన్ని వ్రేలాడేశారు, లోపల ఏమి వున్నదో చూసుకోలేదు.

కానీ ఆంధ్ర తంతితపాలా కార్యాలయానికి విరాళాలు రావడం మొదలయింది. విరాళాలు ఎందుకు వస్తున్నాయా అని విచారణకు దిగారు.

ఇంతలో ఒక శాఖా కార్యాలయం అధిపతి ఐదు రూపాయలు తన విరాళముగా పంపుతూ, 'క్రింది ఉద్యోగులు కూడా విరాళం ఇవ్వాలని అడగలేను. అది బలవంతం అవుతుంది' ఒక వివరణ కూడా దాఖలు చేసుకున్నారు.

తీగలాగితే జరిగిన పంగతి ఇది: ఆ తపాలా చీటీలు తక్కువయిన ఉత్తరాన్ని శాఖా కార్యాలయాలకు పంచాలార్థం పంపేముందు, డైరెక్టరు కార్యాలయంలో ఒక ఉద్యోగి "విరాళాలను అందరూ విరివిగా పంపండి. ఈ క్రింది చిరునామాకు పంపండి" అని తన చిరునామాను, మతి ప్రచారకుల విజ్ఞప్తిని కలుపుకున్నాడు!

తక్కువ పొంపులనుంచి, విరాళాల దాకా క్రింది వ్యవహారం! విచారణ సాగుతున్నది

సూయజ్ సమస్య:

అంతర్జాతీయ రాయబార సంఘాన్ని నియమించాలని ఈజిప్టు సలహా

పరాయి యాజమాన్యం మాత్రం పనికిరాదు

కైరో, సెప్టెంబరు 11: సూయజ్ కాలువ వివాదం పరిష్కరించడానికి ఒక రాయబార సంఘాన్ని నియమించవలసిందని సూచిస్తూ, ఇజ్రేల్ మినహా సర్వరాజ్యాలకూ ఐక్యరాజ్య సమితికీ ఈజిప్టుప్రభుత్వం నిన్న ఆహ్వానాలు పంపింది.

సూయజ్‌పై పరాయి యాజమాన్యం మినహా, రాయబారాలు మరే షరతులకూ లోబడ నవసరంలేకుండా స్వేచ్ఛగా జరగవచ్చని ఈజిప్టు స్పష్టపరిచింది.

సూయజ్ సమస్యను శాంతియుతంగా పరిష్కరించడానికి, కాలువను వినియోగించే దేశాలకే కాక, వివిధాభిప్రాయాలు కల ఇతర దేశాలు అన్నిటికీ ఈజిప్టు ఆహ్వానం పంపింది.

విస్తృత అంతర్జాతీయ సమావేశం జరపడానికి కాలం, స్థలం మొదలైన అన్నీ రాయబార సంఘమే నిర్ణయించాలని ఈజిప్టు నూచన.

సూయజ్ నిర్వహణకు అంతర్జాతీయ సలహా సంఘాన్ని నియమించదలిస్తే ఈజిప్టుకు అభ్యంతరం వుండదు కాని, అది అంతర్జాతీయ సమావేశం నిర్ణయించవలసిన విషయం అన్నారు.

ఈ అంతర్జాతీయ సమావేశం 1888 ఒప్పందాన్ని సమీక్షించాల్సి వస్తుందన్నారు.

ఇప్పటివరకూ రాయబారం జరగలేదు

సూయజ్ సమస్యపై ఇంతవరకూ రాయబారాలు జరగలేదని ఈజిప్టు అభిప్రాయం.

మెంజీస్ సంఘం తమ అభిప్రాయాలను ఈజిప్టుకు తెలిపింది. ఈజిప్టు తన అభిప్రాయాలను మెంజీస్ సంఘానికి తెలిపింది. అంతే కాని రాయబారాలు జరగలేదు. రాయబారాలు జరిపే అధికారం మెంజీస్ సంఘానికి లేదు.

68 దేశాలకు ఆహ్వానాలు

ఆహ్వానం పంపిన దేశంలో సగానికి పైబడి స్వీకరించిన వెంటనే, రాయబారసంఘం సమావేశానికి ఈజిప్టుసన్నాహాలు ప్రారంభిస్తుంది.

ఈజిప్టు ఆహ్వానాన్ని కైరోలో రాయబార కార్యాలయాలు, ఇతర దేశాల ప్రాతినిధ్య కార్యాలయాలు ద్వారా 68 దేశాలకు అందచేశారు.

ఒకరికి పంపారని ఒకరికి పంపలేదనే మాటకు చోటులేకుండా ఆహ్వానాలు సర్వదేశాలకూ పంపారు. ఇప్పుడు సూయజ్ కాలువను వినియోగించని దేశాలకు కూడా ఆహ్వానాలు పంపారు.

ఈజిప్టు జాతీయాధికారానికి భంగం కలుగనివిధంగా సూయజ్ రవాణా సమస్యను పరిష్కరించడానికి మార్గములు కనిపెట్టడం అసాధ్యమేమీ కాదు. పరిష్కరించ వలసిన అంశాలు రవాణా స్వేచ్ఛ, న్యాయమైన సుంకాల విధింపు, రవాణా పదుపాయాల అభివృద్ధి. ఈ అంశాలపై పరిష్కారం అన్ని దేశాలకూ ప్రయోజనకరమే.

ఈ సందర్భంలో బల ప్రయోగాల తిరిగింపులు, సైనిక కేంద్రీకరణ, కాలువలో పనిచేస్తున్న నావికులను ఉద్యోగం విరమించాలని ప్రోద్బల మివ్వడం, ఇవన్నీ ఈజిప్టుకు విచారకారణ మాతున్నాయి. ఇన్ని జరుగుతున్నా ఈజిప్టు ప్రభుత్వం, ప్రజలు ధీర్మత శాంతిని కాపాడుతూ వస్తున్నారు. రవాణా సక్రమంగా జరపడానికి ఈజిప్టు కృషి చేస్తూనే ఉంటుంది.

ఐక్యరాజ్యసమితి సూత్రాలకు కట్టుబడి ఈజిప్టు రాయబారుల ద్వారా ఒప్పందం పదుర్చుకోడానికి కృషి చేస్తూనే ఉంటుంది.

ఎవరిపొత్తూ మాకు అక్కరలేదు

ఈజిప్టుకు ఎవరి భూభాగంపైనా వాంఛలేదు, ఎవరి జాతీయాధికారాలనీ హక్కులనీ భంగపరచాలనే కోరికలేదు, ఎవరిపట్లా ఈజిప్టుకు పక్షపాతం లేదు. ఏ అంతర్జాతీయ ఒప్పందాలనూ అతిక్రమించాలని కాని, ఎవరికీ వ్యతిరేకమణ చేసే [illegible] ఈజిప్టుకు లేవు, అని ప్రభుత్వం

(4 వ పేజీ 3 కాలం చూడుడు)

ధాన్యాలసుదచుతే వ్యాపారస్తులకే నష్టం

శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ హెచ్చరిక

కాన్పూరు, సెప్టెంబరు 10: "ఆహారధాన్యాల ధరలూ, వస్త్రాలధరలూ ఇకమీదట పెరగకుండా వుండేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలన్నీ తీసుకుంటుంది. వ్యాపారస్థులు తమ స్వలాభాన్ని, సంఘక్షేమాన్నీ దృష్టిలో ఉంచుకొని ధాన్యాలను విడుదలచెయ్యకపోతే వారే నష్టపడవలసి ఉంటుంది." అని కేంద్ర ఆహారశాఖామంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ వ్యాపారస్తులను హెచ్చరించారు.

ఆయన ఇలా అన్నారు. "భారత ప్రభుత్వం ఈ మధ్యనే అమెరికా, బర్మా, చైనా దేశాలనుండి ఆహారధాన్యాలను తెప్పించుకునేందుకు ఒప్పందాలు చేసుకుంది. వ్యాపారస్తులు ధాన్యాలను విక్రయించకుండా నిల్వచేసినంతమాత్రాన కలిగే ప్రయోజనమేమీ లేదు. ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఆహారధాన్యాల పరిస్థితులను ఒకకంట కనిపెడుతూనే ఉంది"

"రెండవ పంచవర్ష ప్రణాళిక పనుపరించి అభివృద్ధికార్యక్రమాలు అమలు జరుగుతున్న సమయంలో వస్తువుల వినియోగం హెచ్చుతుంది. ముఖ్యమైన వస్తువులధరలు విపరీతంగా పెరిగిపోకుండా ఉండేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుంది. సంసిద్ధంగా ఉంది. అందువల్ల ప్రస్తుత ధరలు పెరిగినంతమాత్రాన ప్రజలు భయపడ నవసరంలేదు."

"మేరుధీరుడు"

పండిత పంత్‌కు శ్రీ నెహ్రూ జోహార్లు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10 : హిమాలయా ప్రాంతాన (ఉత్తరప్రదేశ్) నికి కొండిన పండిత గోవిందవల్లభ పంత్ మిక్కిలి కీర్తిగా పరిణమించిన రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సమస్యలను హిమాలయం వలె ఎదుర్కొన్నారు" అని ప్రధాని నెహ్రూ డిల్లీ పౌరులు ఏర్పాటు చేసిన పండిత పంత్ 69 వ జన్మదినోత్సవంలో చెప్పారు. వీరు 1954 లో కేంద్రమంత్రివర్గంలో ప్రవేశించినప్పటినుంచి తన బాధ్యతలను చాలావరకు తగ్గించారని శ్రీ నెహ్రూ పండిత పంత్ ను ప్రశంసించారు.

వెస్టరన్ ఇండియా ఆయిల్ డిస్ట్రిబ్యూటింగ్ కంపెనీ
310/311, లింగిచెట్టివీధి, మద్రాసు.
ప్రకటన
ఫిలిప్స్ లైట్
చాలకాలం ఎదురుచూస్తున్న "ఎమ్. టి." మద్రాసున
మండే టాంకర్ నోవిస్ లిమిటెడ్ 17-9-56 చేరనున్నది.
ఏజంట్లు — గమనింపగోరడమైనది.

ఖైదీలకు సంగీత వినోదాలు

తెనాలి సబ్ జైలులో

తెనాలి, సెప్టెంబరు 7:- సబ్-జైలు ఆవరణలో పురపాలక సంఘం నెలకొల్పిన దూరశ్రవణ సౌకర్యానికి కలెక్టరు శ్రీ భగవాన్‌దాసు మొన్న ప్రారంభించారు.

విడుదలయిన ఖైదీల సహాయ సంఘ ఆధ్వర్యాన సభ జరిగింది. శ్రీ సయద్ అహమ్మద్ అధ్యక్షతి వహించారు. శ్రీ సి. హనుమంతరావు నివేదిక చదువుతూ యీ సౌకర్యం నెలకొల్పడానికి అయిన ఖర్చులో సగం ఈ సంఘం, తితిమాది పురపాలక సంఘం భరించాయని చెప్పారు.

శ్రీ భగవాన్‌దాసు మాట్లాడుతూ యిటువంటి సహాయ సంఘాల ప్రయోజనాలు వివరించారు. ఖైదీలు విడుదలయిన తరువాత వారి అవసరాలు తెలియడం లేదని, అందుకని తగు సహాయం అందించే వీలులేక పోతోందని తెలిపారు. సబ్ జైళ్ళలో వీలయినంతగా వీడియోలు నెలకొల్పడం యీ సంఘపు పుట్టుకేనని చెప్పారు. ఖైదీల హృదయ పరివర్తనకు సంగీత, వినోద కార్యక్రమాలు కూడా తోడ్పడగలవని అన్నారు. పత్రికలు కూడా వారికి అందుబాటులో వుంచే సౌకర్యం కలుగజేయాలని కోరారు. శ్రీ కె. దామోదరయ్య ప్రసంగించారు. శ్రీ కె. యస్. కృష్ణమూర్తి వందన మర్పించారు.

బేజెన్-పావెల్ గైడ్ మందిరానికి శంకుస్థాపన

పొద్దూరి, సెప్టెంబరు 10: ఇక్కడ నిర్మిస్తున్న బేడెన్—పావెల్ గైడ్ మందిరానికీ, కేట్ శ్రీ కొరోడిమల్ పేరిట నిర్మిస్తున్న భారత బాలభటుల జాతీయశిక్షణా మందిరానికీ రాష్ట్రపతి డాక్టరు రాజేంద్రప్రసాద్ శంకుస్థాపనలు చేశారు.

మధ్యప్రదేశ్ ప్రభుత్వం విరాళంగా ఇచ్చిన 50 ఎకరాలభూమిలో ఈ రెండు భవనాలూ రూ. లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తారు. రాయఘర్ వాస్తవ్యుడు శ్రీ కిరోడీమల్ ఈ నిర్మాణాలకు రూ. 50 వేలు విరాళమిచ్చారు.

శిక్షణా కేంద్రాన్ని ఇంగ్లండులోని అంతర్జాతీయ బాలభటుల శిక్షణా కేంద్రాన్ని నడిపే పద్ధతులలో నిర్వహిస్తారు. యువజనుల సంక్షేమానికి సంబంధించిన సమస్యలపై దీనిలో పరిశోధనలు జరుగుతాయి. ప్రతి సంవత్సరం రెండు వేలమంది బాలబాలికలకు శిక్షణ లభిస్తుంది.

రాష్ట్రపతి తమ ప్రసంగంలో బాలభటులు ప్రజలకు క్రమశిక్షణ, బాధ్యతల నిర్వహణ మొదలైన విషయాలను నేర్పాలని ఉద్బోధించారు.

ఉత్సవానికి గవర్నర్ డాక్టర్ పట్టాభి సీతారామయ్య, ముఖ్యమంత్రి శ్రీ రవిశంకర్ శుక్లా ప్రభృతులు హాజరయ్యారు.

యల్లర్తి యాత్రికులకు హెచ్చరిక

కర్నూలు, సెప్టెంబరు 9: ఈజిల్లా యెల్లర్తి గ్రామంలో ఉరుసుకు వెళ్ళదలచిన యాత్రికులు ముందుగా కలరా ఇంజక్షనులు తీసుకొని, ఆ విధంగా ఇంజక్షనులు తీసుకొన్నట్లు, ఆరోగ్యశాఖ ఇన్‌స్పెక్టరునుండి గాని, శానిటరీ ఇన్‌స్పెక్టరు నుండి గాని ధృవపత్రం పట్టుకుని వెళ్లాలని జిలా ఆరోగ్యాధికారి హెచ్చరిస్తున్నారు.

రాష్ట్ర వార్తలు

సర్వవరం

జిల్లాకలెక్టరు శ్రీ ఎ. కృష్ణస్వామి సర్వవరం గ్రామంలో ఇటీవల ప్రారంభించిన 9 ఫర్లాంగులరోడ్డు నిర్మాణం సంక్షేమ, సమాజ అభివృద్ధిశాఖోద్యోగుల యాజమాన్యాన సమాప్తమయింది. గ్రామంలో ఏడు వేల రూపాయల వ్యయంతో నిర్మించిన పాఠశాల నూతనభవనానికి గత వారం కలెక్టరు భార్య ప్రారంభోత్సవం జరిపారు.

గ్రామాభివృద్ధి సంఘ కార్యదర్శి శ్రీ కె. బి. శాస్త్రి తాము నిర్వహించిన కార్యక్రమాలను వివరించారు. జిల్లా వ్యవసాయాధికారి శ్రీ సి. హనుమంతరావుకూడా ప్రసంగించారు.

తెనాలి

తాలూకా గుడ్డెలదుకాణాల ఉద్యోగులుగతివారం శ్రీమద్ది సత్యనారాయణ అధ్యక్షతను సమావేశమై ఆహారధాన్యాల ధరలు విపరీతంగా పెరిగినందువల్ల కార్మికులు, గుమాస్తాలూ చాలా ఇబ్బంది పడవలసివస్తోందనీ, అందువల్ల వెంటనే చౌక విక్రయశాలలు తెరవాలనీ ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. దుకాణాలలోని గుమాస్తాలకు కూడా ప్రావిడెంటు ఫండు పథకం వర్తింపచెయ్యాలని వీరు కోరారు.

* * *

తాలూకా ఉన్నత పాఠశాల జూనియర్ రెడ్‌క్రాస్ దళానికి శ్రీమతి ప్రమీలా భగవాన్‌దాసు నిన్న ప్రారంభించారు. శ్రీయుతులు కోట్ల సదాశివశాస్త్రి ప్రార్థన చేశారు. శ్రీ బి. వి. సుబ్బరాయశాస్త్రి స్వాగతమిచ్చారు. శ్రీ యస్. భగవాన్‌దాసు అధ్యక్షతి వహించారు. శ్రీ కె. యస్. కృష్ణమూర్తి పతాకం ఎగురవేశారు. అధ్యక్షుడు మాట్లాడుతూ ఇటువంటి దళం ప్రతి పాఠశాలలోను ఏర్పాటు కావాలన్నారు. విద్యార్థులు పిన్నవయస్సు నుంచీ సేవాసక్తి అలవర్చుకోవాలని కోరారు. శ్రీ వి. కామేశ్వరరావు నివేదిక చదివారు. శ్రీ వి. యస్. పోసుయాజులు వందనమర్పించారు.

కొడమంచిలి

కొడమంచిలి గ్రామ మేజరు పంచాయతీ అధ్యక్షస్థానానికి ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన శ్రీ మన్నె వెంకట నారాయణ గౌరవార్థం ఒక సమావేశం ఏర్పాటు చేశారు. ప్రదేశ్ కాంగ్రెసు సభ్యుడు శ్రీ పరికొల శేషావతారం ప్రసంగించారు. గ్రామ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ చిలుకూరి పట్టాభిరామారావు కాంగ్రెసు అభ్యర్థులకు వోట్లు వేసి గెలిపించినందుకు గ్రామస్థులకు కృతజ్ఞత చెల్లించారు. శ్రీ అడబాల వీరాస్వామి పంచాయతీ పరిపాలన యొక్క విశిష్టతను వివరించారు. సభానంతరం ఆజాద్ కళాసమితి "రత్నాలు" అనే నాటకాన్ని ప్రదర్శించింది.

శ్రీకాకుళం

జిల్లా సోషలిస్టుపార్టీ కార్యవర్గం 2 వ తేదీన పార్టీ కార్యాలయంలో శ్రీ వంగపండు పారన్నాయుడు అధ్యక్షతను సమావేశమైంది. 30 మంది కార్యకర్తలు హాజరయ్యారు. ప్రదేశ్ సోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ బి. శ్రీ రామమూర్తి పతాకోత్సవం జరిపారు. ఆహారధాన్యాల ధరలు విపరీతంగా పెరిగినందువల్ల ప్రభుత్వ చౌకదుకాణాలద్వారా ధాన్యం విక్రయించాలనీ, ప్రణాళికా సంఘం సూచించిన ప్రకారం కనిష్ఠ - గరిష్ఠ పరిమితులను నిర్ణయించి భూసంస్కరణలు అమలు జరపాలనీ తీర్మానించారు.

నరాజీవీడు

స్పోర్టింగ్ క్లబ్బు సర్వసభ్య సమావేశం ఇటీవల జరిగింది. నూతన సంవత్సర కార్యవర్గానికి దిగువసభ్యులు ఎన్నికయ్యారు: శ్రీయుతులు పి. రామకృష్ణరావు (అధ్యక్షుడు), పి. సుబ్బారావు (ఉపాధ్యక్షుడు), ఐ. వి. చలపతిరావు (కార్యదర్శి), పి. కృష్ణారావు (సహాయ కార్యదర్శి), కె. సాంబశివరావు (కోశాధికారి).

క్లబ్బు యాజమాన్యాన అక్టోబరు 1 వ తేదీ నుంచీ అఖిలభారతి చెదురుగుడు పోటీలు జరుగుతాయి. వివరములు కార్యదర్శికి వ్రాసి తెలుసుకోవచ్చును.

తొర్రేడు

శ్రీ కౌండిన్యానంద విద్యాలయ విద్యార్థులు శ్రీ హితార్థి అధ్యక్షతన సమావేశమై మహాబూబ్ నగరం రైలు ప్రమాదంలో మరణించినవారిపట్ల విచారం ప్రకటించారు. రామ్పాలో వరదబాధితమైన ప్రాంతాలలో యితర మెట్ట ప్రాంతాలలో చౌకదుకాణాలు నెలకొల్పాలని కోరుతూ తీర్మానించారు.

కొండయ్యపేట

పెద్దాపురం కొండయ్యపేటలో పురపాలక హరిజన సేవక సంఘాల సంయుక్త యాజమాన్యాన "హరిజనోద్ధరణ దినోత్సవం" జరిగింది. శ్రీ బి. వీరభద్రరావు అధ్యక్షత వహించారు. బాలికల ప్రార్థనతో కార్యక్రమం ప్రారంభమైంది. అధ్యక్షుడు తన తొలి పలుకులలో హరిజనుల పురోభివృద్ధికి గాంధీమహాత్ముడు చేసిన సేవను వివరించారు. అనంతరం పురపాలక సంఘ కమీషనర్ శ్రీ ఐ. సుబ్బరాజు హరిజనుల పురోభివృద్ధికి ప్రభుత్వం అమలుజరుపుతున్న ప్రణాళికలపై ప్రసంగించారు. శ్రీ పి. యస్. జేసుదాసు వందన సమర్పణం చేశారు.

కడప

జిల్లాలో భూదాన ఉద్యమాన్ని ప్రచారంలోకి తీసుకు రావటానికి దిగువ సభ్యులతో ఒక సంఘాన్ని నెలకొల్పారు. శ్రీయుతులు శ్రీ రావుల మునిరెడ్డి, పి. వి. పట్టాభి రామిరెడ్డి, కె. వై. పి. వాగిరెడ్డి, జి. వెంకట సుబ్బరాజు, వాగిరెడ్డి సుబ్బారెడ్డి, వి. వీరభద్రమ్మ. శ్రీవీరభద్రమ్మ జిల్లా సంచాలకగా వ్యవహరిస్తారు.

కాకినాడ

కాకినాడ, సెప్టెంబరు 8: పురపాలక సంఘ కాంగ్రెసుపక్ష నాయకుడుగా శ్రీ దంటు భాస్కరరావు, ఉపనాయకుడుగా శ్రీ జి. జగన్నాథరావు ఎన్నికయినారు. కార్యదర్శి శ్రీ కె. వి. బ్రాంనిక్-శ్రీ జి. రామస్వామి.

పొన్నమండ

స్థానికోన్నత పాఠశాలకు, పుస్తక భాండాగారమునకు ఉచితంగా భూమి నిచ్చిన శ్రీ చెరూరిసింగరాజును గ్రామస్థులు శ్రీ నూరి శెట్టి వెంకటస్వామి నాయుడు అభ్యర్థితను సన్మానించారు. శ్రీ శాటిపర్తి వెంకటరెడ్డి స్వాగతమిచ్చారు. శ్రీ రుద్రాజు సింగరాజు సన్మాన పత్రం సమర్పించారు. మరి కొందరు గాంధి పటము, గీతా ప్రవచనము గ్రంథములను, బహూకరించారు. పి. ప్రకాశరావు, సుందర రామారావు, శ్రీ పాద సత్యంపంతులు గారలు వారి దాతృత్వం గుణగణాలు కొనియాడుతూ ప్రసంగించారు. పిమ్మట సింగరాజు గారు సభ్యులకు కృతజ్ఞతను వెలడిస్తూ తమ శక్తి కొలది గ్రామాభివృద్ధికి తోడ్పడు తామన్నారు. శ్రీ ఎమ్. చిన్నయ్య వందనాలు చెప్పారు.

అయినంపూడి

శ్రీ వేణుగోపాలగ్రంథాలయ పంచమ వార్షికోత్సవ సందర్భమున, శ్రీయరబర పెద సుబ్బయ్య గారి అధ్యక్షతన యీ క్రింది వారిని గ్రంథాలయ నూతనపాలక వరం సభ్యులుగా ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు శ్రీ తిరుమలశెట్టి తిరుపతియ్య, శ్రీ యరబర్ల కృష్ణమూర్తి కార్యదర్శి శ్రీ కూచేటి రామారావు కోశాధికారి బడేసుబ్బారావు, మరీదు రంగారావు గారలు.

వరంగల్లు

ఆర్య సమాజ ఆధ్వర్యాన యీ నెల 1 న జరిగిన సభలో రైలు ప్రమాదంలో మరణించిన వారిపట్ల విచారం ప్రకటించారు. ఆర్యసమాజ నాయకుడు శ్రీ బన్సీలాల్ వ్యాస్, మరి ఆరుగురు కార్యకర్తలు ప్రాణాలు గోల్పోయినందుకు గాఢ సంతాపం వెల్లడిస్తూ వారి కుటుంబాలకు సానుభూతి తెలిపారు. శ్రీ చరుకు కొంతయ్య అధ్యక్షతి వహించారు.

విజయనగరం

మహారాజా వారి కళాశాల ప్రాచ్య భాషా విభాగాధ్యక్షులు శ్రీ కొత్తపల్లి వీరభద్రరావుకు ఆంధ్ర విశ్వవిద్యాలయం తత్త్వశాస్త్రంలో డాక్టరేట్ బిరుదం యిచ్చిన సందర్భం పురస్కరించుకొని కళాశాల హైస్కూలు ఉపాధ్యాయ సంఘం వారిని సన్మానించింది. శ్రీ ఎ. యల్. నారాయణ అధ్యక్షతి వహించారు. శ్రీ రోణంకి అప్పలస్వామి, శ్రీ అప్పల్ల పోతేశ్వర శర్మ ప్రసంగించారు. శ్రీ జి. వి. రమణయ్య వందనమర్పించారు.

ములకపల్లి

ములకపల్లి సమాజ అభివృద్ధి శాఖ యాజమాన్యాన గత నెల 25 వ తేదీన గ్రామనాయకుల శిక్షణ శిబిరం ప్రారంభమైంది. సమావేశానికి పశ్చిమగోదావరిజిల్లా ప్రణాళికా శాఖాధికారి శ్రీ కె. దామోదర రెడి అధ్యక్షతి వహించారు. శిక్షణ శిబిరం డైరెక్టరు శ్రీ జై. యం. ఖాన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. శ్రీయుతులు బి. వెంకటస్వామి, (బ్లాకు అభివృద్ధి శాఖోద్యోగి), జి. వి. నరసింహారావు (ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు) ప్రసంగించారు. శ్రీ ఖాన్ సమాజ అభివృద్ధిశాఖ కార్యక్రమాలనూ గ్రామనాయకుల విధులనూ వివరించారు. శిక్షణ పొందుతున్న గ్రామనాయకులు ఉన్నత పాఠశాల సమీపంలో ఉన్న రోడ్డును బాగుచేశారు. సాయంత్రం జరిగిన సమావేశంలో కొవ్వూరు ప్రభుత్వ ఆస్పత్రి వైద్యుడు శ్రీ కె. వెంకటరావు ప్రథమ చికిత్సను గూర్చి, వృత్తి సంరక్షణ శాఖ సహోద్యోగి శ్రీ పి. అమ్మిరాజు వృత్తి సంపదను గూర్చి ప్రసంగించారు. రాత్రి మల్లాది సోదరిమణులు భరతనాట్యం ప్రదర్శించారు.

బుగ్గ

అభివృద్ధిశాఖ ఆధ్వర్యాన బుగ్గ గ్రామంలో గ్రామనాయకుల శిక్షణ శిబిరం నెలకొల్పారు. శ్రీ జి. గోవిందరాజులు అభివృద్ధి శాఖోద్యోగి) ప్రారంభోత్సవం జరిపారు. శ్రీయుతులు నారాయణరావు, జి. ఆర్. పిచ్చిరెడ్డి వ్యవసాయం, జాతీయ విస్తరణ ప్రణాళికలు మొదలైన విషయాలపై ప్రసంగించారు.

రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ డైరక్టు శ్రీ యస్. యాగంటి, జిల్లాభారతి సేవక సమాజ కార్యదర్శి శ్రీ రాజగోపాలనాయుడు, శిబిరాన్ని సందర్శించి తాము నేర్చుకొన్న విషయాలను ప్రజలకు అందచేయాలని గ్రామనాయకులకు సలహా ఇచ్చారు.

సభలూ సమావేశాలు

కొవ్వూరు తాలూకా రాజకీయబాధితుల అవసర సమావేశం ఈ నెల 14 వ తేదీన కొవ్వూరులో జరుగుతుంది. రెవిన్యూ మంత్రి వద్దకు రాయభారం పంపే విషయం యీ సమావేశంలో చర్చిస్తారు.

పంచాయతీఎన్నికలు

వివిధ పంచాయతీలకు దిగువ సభ్యులు ఎన్నికయ్యారు.

కంతం రాజుకొండూరు

శ్రీయుతులు దొడా సుబ్బారావు, షేక్ మహమ్మద్ సాహెబ్, కడియాల కోటయ్య, కొండూరు వెంకటసుబ్బయ్య, కొండూరు ముసలయ్య, దూళ్ళ గోపాలరావు, శ్రీమతి మలిచేని పర్వతి వర్తనమ్మ.

శ్రీ జేవాధక్షుని సుబ్బారావు అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు.

చింతలపూడి

శ్రీ మాదాసు వీరవెంకయ్య అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు.

గోడి

శ్రీయుతులు రుద్రరాజు రామకృష్ణమరాజు, రుద్రరాజు వెంకటరాజు, ఆదిపాతయ్యనాయుడు, కట్టా నారాయణమూర్తి, కందిరీకల ముత్యాలు, కటారి నారాయణమూర్తి, పంగాని నరసింహులు, తోట నరసింహులు.

ఉండి

శ్రీ చెన్నంశెట్టి ఆదినారాయణ అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు.

పిడుగురాళ్ళ

శ్రీమతి యం. కరుణమ్మ.

నందూరు

శ్రీ కొండా చిన్నసాంబిరెడ్డి అధ్యక్షుడుగానూ, శ్రీ టి. సాంబిరెడ్డి ఉపాధ్యక్షుడుగానూ, శ్రీ మతి జోన్నల కోటమ్మిరెడ్డి సభ్యురాలుగానూ ఎన్నికయ్యారు.

నల్లచెరువుపల్లె

శ్రీయుతులు రామిరెడి చిన్నపోమిరెడ్డి, రామిరెడ్డి చిన్నలక్ష్మీరెడ్డి గారి ఈశ్వరరెడ్డి, పాలకొండుగారి గంగన్న, పాదు కొండారెడ్డి, యస్. ఫకీరుడ్డి, పెన్నపూసయల్లారెడ్డి, పుట్టి సుబ్బయ్య

ఇడుపులపాడు

చీరాల, సెప్టెంబరు 8: ఇడుపులపాడు గ్రామపంచాయతీకి జరిగిన ఎన్నికలలో, పి. సూర్యనారాయణ, జి. రామయ్య, జి. ఆదిశేషు, కె. వి. సుబ్బారెడ్డి, కె. కోటయ్య, బి. ఎపోజ్, ఎ. సుబ్బారాయుడు, పి. రత్తయ్య, యస్. శ్రీ లక్ష్మయ్యగారలు దొన్నికైనారు. శ్రీ పుల్లెల రత్తయ్య అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు.

ఇటుగుళ్ళపాడు

ఈ పంచాయతీకి శ్రీ అయ్యపు చిన్న వెంకటసుబ్బయ్య అధ్యక్షులుగా ఎన్నికైనారు.

కొత్తకోట

అధ్యక్షుడుగా శ్రీ కోట నారాయణదొర, ఉపాధ్యక్షుడుగా శ్రీ గుమ్మడి నరసయ్యదొర ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

మర్రివలస

అమిరెడ్డి సత్యనారాయణ దొర అధ్యక్షుడుగాను, ఉపాధ్యక్షుడుగా ఎలిశెట్టి తాతమ్మ దొర ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

కొవ్వలి

శ్రీయుతులు వెలనూటి లోకనాథరావు (అధ్యక్షుడు), వడ్లపట్ల పాండురంగరావు, (ఉపాధ్యక్షుడు) వడ్లపట్ల నారాయణరావు, వడ్లపట్ల నాగశిరోమణి, మొటపర్తి అంజనేయులు, ముత్యాల పుల్లయ్య, పనపల బలరామస్వామి, బూసి స్వామిదాసు, పల్లా లక్ష్మయ్య, (సభ్యులు).

ఊరందూరు

అధ్యక్షుడుగా శ్రీ లేబాకు శ్యామరెడ్డి మహిళాస్థానానికి శ్రీమతి కె. ఆదెమ్మ ఎన్నికైనారు.

నారాయణపురం

అధ్యక్షుడుగా శ్రీ ఎ. కృష్ణయ్య, మహిళాస్థానానికి శ్రీమతి ఎం. మహాలక్ష్మమ్మ ఎన్నికైనారు.

గుంటక్రిందిపల్లి

అధ్యక్షుడుగా ఎస్. వీరప్పరెడ్డి, మహిళాస్థానమునకు శ్రీమతి కె. ముసెమ్మ ఎన్నికైనారు.

మద్దిలేడు

అధ్యక్షులుగా జి. చెంచురెడ్డి, మహిళాస్థానానికి శ్రీమతి టి. నరసమ్మ ఎన్నికైనారు.

కాపగున్నేరి

అధ్యక్షుడుగా శ్రీ ఎన్. వెంకటరెడ్డి, మహిళా స్థానమునకు శ్రీమతి రోశిమ్మ ఎన్నికైనారు.

చెర్లోపల్లి

అధ్యక్షుడుగా శ్రీ ఎం. బత్తివాయుడు, మహిళాస్థానమునకు శ్రీమతి కె. చెంచమ్మ ఎన్నికైనారు.

పుల్లారెడ్డి ఖండ్రిగ

అధ్యక్షుడుగా శ్రీ సి. కృష్ణారెడ్డి, మహిళా స్థానమునకు శ్రీమతి కె. బత్తెమ్మ ఎన్నికైనారు.

ఎగువవీధి

అధ్యక్షుడుగా శ్రీ డి. బత్తిరెడ్డి, మహిళా స్థానమునకు శ్రీమతి యం వెంకటసుబ్బమ్మ ఎన్నికైనారు.

చల్లపాలెం

అధ్యక్షుడుగా శ్రీ వాకు వెంకటరెడ్డి మహిళా ప్రతినిధిగా ఎ. లక్ష్మమ్మ ఎన్నికైనారు.

మేర్లపాలెం

అధ్యక్షుడుగా శ్రీ జె. రామచంద్రారెడ్డి మహిళా స్థానమునకు శ్రీ టి భీమమ్మ ఎన్నికైనారు.

ఏర్పేడు

అధ్యక్షుడుగా శ్రీ ఎస్. బత్తి నాయుడు, మహిళాస్థానమునకు శ్రీమతి ఎస్. సుబ్బమ్మ ఎన్నికైనారు.

వేలమూరిపాడు

మహిళా ప్రతినిధిగా శ్రీమతి సింగరి సావిత్రమ్మ ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

పరచూరు

శ్రీ లంకా వెంకటేశ్వరు అధ్యక్షుడుగా ఎన్నికైనారు.

అయ్యగారి రుద్రవరం

మహిళాస్థానమునకు శ్రీమతి మున్నబూరి అమ్మిరాజు, అధ్యక్షుడుగా శ్రీ మున్నబూరి రంగారావు ఎన్నికైనారు.

కాకుకాడు

అధ్యక్షుడుగా శ్రీ పంకెన వీరరాఘవరావు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

వైకరం

అధ్యక్షుడుగా శ్రీ చెన్నారెడ్డి వెంకటకృష్ణమూర్తి ఎన్నికైనారు.

కొండ్రుపోలు

అధ్యక్షుడుగా శ్రీ తిల్లా ప్రకడ జనకోమోహనరావు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

కానూరు అగ్రహారం

అధ్యక్షుడుగా శ్రీ దర్భా ఫైసులు ఎన్నికైనారు.

ఉసిరిమర్రు

అధ్యక్షుడుగా శ్రీ పుల్లా రామారావు ఎన్నికైనారు.

తాడిపర్రు

అధ్యక్షుడుగా శ్రీ గారపాటి వెంకట సుబ్బారావు ఎన్నికైనారు.

జిన్నూరు

అధ్యక్షుడుగా శ్రీ భూపతిరాజు లక్ష్మీనర్సరాజు ఎన్నికైనారు.

కొడమంచి

అధ్యక్షుడుగా మన్నె వెంకటనారాయణ ఎన్నికైనారు.

కాళహస్తి తాలూకా

నీర్పాకోట

శ్రీయుతులు అరణిరమణారెడ్డి, పకీరావు, అలిమేలయ్య, గంధం పిచ్చయ్య, పా. జంకయ్య, మేలారెడ్డి, పంగూరు, గంధం వారయ్య, ఇలక బాలయ్య.

కనమనంచేడు

శ్రీయుతులు పుచ్చూరు దయావందం, రాసమాత్రు చింతయ్య, బలరామయ్య, మల్లెపల్లి వెంకయ్య, యా. కృష్ణమనాయుడు, పమ్మదాల వెంకటరమణయ్య, యాదమలి వెంకటసుబ్బాపాయుడు.

గాజుల పెట్లూరు

శ్రీయుతులు తిరువీధి చిన్న వెంకటయ్య, అంబటిబాలవంగారెడ్డి, పెబూరు సుబ్బయ్య, రేమపులయి, పాలయ్య, యెద్దలకృష్ణారెడ్డి, అభాకపీరరాఘవరెడ్డి.

కొత్తపాళెం

శ్రీయుతులు నాగాక చినమునిరెడ్డి, వామకొరి వెంగారెడ్డి, కొర్పటి గంగిరెడ్డి, గుమకల వీరయ్య, షేకు అబుల్ ఖాదర్ సాహెబు భూతొట్టిచంగయ్య.

తంగేళ్లపాళెం

శ్రీయుతులు తటుకు రోశయ్య, కాటుకోట రంగప్పనాయుడు, మద్దిశేవి అక్కప్పనాయుడు, శ్రీరాములుశెట్టి, బెజవాడ మునెయ్య, చింతవెంకటేశు.

తంగేలపాలెం

శ్రీ తటుకు రోసయ్య, శ్రీ కాటుకోట రాగప్పనాయుడు, శ్రీ మద్దిశేవి అక్కప్పనాయుడు, శ్రీరాములుశెట్టి, శ్రీ బెజవాడ మునెయ్య, శ్రీ చింతవెంకటేశు.

కల్లివెట్టు

శ్రీ కోటరెడ్డి రామకృష్ణారెడ్డి, శ్రీ అబ్బాయి, శ్రీ పూరిపాక బోడిరెడ్డి, శ్రీ సులపల వెంకటస్వామిశెట్టి, శ్రీ వేమపామి వెంకటసుబ్బానాయుడు, శ్రీ తుపాకుల రాగయ్య, శ్రీ యర్రబోయ వెంకటప్పనాయుడు.

పల్లమాల

శ్రీ సిద్దురాజు పెంచలయ్య, శ్రీ గుమ్మడిపూడి పుల్లబాది, శ్రీ జొన్నల రామకృష్ణారెడ్డి, శ్రీ గొటమాల వీరాసామి, శ్రీ యేకొల్లు వెంకటసుబ్బారెడ్డి, శ్రీ పెలటం పెద్దరాగయ్య.

తలారివెట్టు

శ్రీ బొగ్గుల రామరాఘులు, శ్రీ పనబాక వేమలయ్య, శ్రీ పక్కాల చెన్నకృష్ణయ్య, శ్రీ ప్రిడిలి పిల్లయ్యశెట్టి, శ్రీ మా. వెంకటసుబ్బాబత్తుడు శ్రీ అళ్వారి వెంకటయ్య.

నిడుబ్రోలు పంచాయతీ

నిడుబ్రోలు, సెప్టెంబరు 6: గ్రామపంచాయతీకి శ్రీ కొసరాజు బ్రహ్మయ్య ఏకగ్రీవంగా అధ్యక్షుడుగా ఎన్నికయినారు.

శ్రీ బ్రహ్మయ్య తమ కృతజ్ఞతి చెల్లడిస్తూ పరిపాలనలో ప్రజాసహకారం కోసం అర్థించారు. శ్రీ గుమ్మడి ముత్తియ్య సభ్యుల తరఫున సహకారం వాగ్దానం చేశారు. శ్రీ కె. అమ్మయ్య గ్రామాభివృద్ధి పనులు వివరించారు.

శ్రీ ఐ. సత్యనారాయణరావు వందనమర్పించారు.

ఆంధ్రా హైకోర్టు దసరా సెలవలు

గుంటూరు, సెప్టెంబరు 6: ఆంధ్రా హైకోర్టుకు అక్టోబరు 4 వ తేదీ మొదలు 31 వ తేదీ వరకూ (మొదటి రోజూ చివరిరోజూ కలుపుకొని) దసరాశెలవలు అని రిజిస్ట్రార్ తెల్పుతున్నారు.

ఆకాశవాణి

గురువారం, సెప్టెంబరు 13

విజయవాడ

ఉ॥ 6-50 స్వాగతం 6-55 ప్రసార విశేషాలు 7 తెలుగున వా 7 15 శుభనాయ్ (రి) 7-30 మద్రాసువలె 8 ఆంగ్లమున వా.

మ॥ 12-30 రూ॥ పాఠశాల 1 (బి) వలె 1-30 (రి) 1-40 హిందీలో వా. 1-50 తెలుగున వా. 2 కణువు 2.10 ఉ॥ పాఠశాల ఫొంచాలిశిక్షణం-నాటిక 2.40 కణువు 2-50 (ప్రా॥ పాఠశాల

సా॥ 5 30 వీణ 5-45 సంగీతశిక్షణ 6 సానిక ప్రకటనలు 6-5 ప్రాంతీయ వా. 6.15 గ్రామ కార్యక్రమం వ్యవసాయగోష్ఠి నూనెగింజలు (ప్రసంగం) వి. వెంకటరామయ్య 7 తెలుగున వా 7.15 గీతావళి ఎం. దుర్గాప్రసాద్ 7.30 నా జీవితములు విస్మరించడానికి వీలులేని సంఘటనలు — ఉపాధ్యాయునిక (ప్రసంగం) 7-45 వీణ 8 ఆంధ్ర జానపదగీతాలు 8.15 ఎస్ అణ్ణామలై నాయకర్ 8.30 ఎ. ఐ ఆర్. వాద్యబృందం 8-45 రామాయణ నాటకములు (ప్రసంగం) భాగవతుల కుటుంబరావు 9 ఆంగ్లమున వా. 9-15 గీత వళి ఎం. దుర్గాప్రసాద్ 9-30 యాంత్రిక పురోగమనము — రాజగిరి (రూపకం) 9-50 ఎస్. అణ్ణామలై నాయకర్ 10 ప్రసారసమాప్తి.

మద్రాసు (ఎ)

ఉ॥ 6.50 స్వాగతం 6.55 కార్యక్రమ వివరణ 7 వాద్యసమ్మేళనం 7-15 తమిళమున వా. 7-30 కె. శంకరిఅమ్మాళ్. మ॥ 12-30 పాఠశాల (బి) 1 మహిళామండలి-యువతీ సమస్యలు - చర్చ 1-30 (రి) 1-40 హిందీలో వా. 1-50 (రి) 2 తమిళమున వా. 2-10 పాఠశాల (బి).

సా॥ 5 పాశ్చాత్య సంగీతం (రి) 5-30 జి. త్యాగరాజపిళ్లై-వాదస్వరం 6-5 ప్రాంతీయ వా. 6.15 ఎస్. పట్టాభిరామన్ 6-45 ముడి కొండాన్ మధురం 7-15 తమిళమున వా. 7-30 నీతిశతక (రి) పి. రాజగోపాలాచారి 7-35 క్లారినెట్ 7-45 రాగం తానం పల్లవి—అరియకుడి రామానుజయ్యంగార్ టి. ఎన్. కృష్ణన్-వయొలిన్ పాలఘాట్ మణి-మృదంగం 9 పాశ్చాత్యసంగీతం (రి) 9-30 డాగర్ హోదరులు (స్టూ. రి.) 9.45 సుగమ్ సంగీత్ 10 శ్రోతలు కోరినపాటలు (రి) 10-30 ప్రసారసమాప్తి.

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగు వా 7-15 ఉదయగానం (రి) 7-30 ఎ వలె 8 ఆంగ్ల వా. మ॥ 12 కార్మికుల కార్యక్రమం 22-30 మా॥ పాఠశాల 1 (రి) 1-30 ఆంగ్ల వా 1.40 (రి) 1.50 తెలుగు వా 2 సుగమ్ సంగీత్ 2-10 ఉ॥ పాఠశాల 2-40 కణువు 2.50 (ప్రా॥ పాఠశాల

సా॥ 5 ఎ వలె 5-50 సానిక ప్రకటనలు 6 ఆంగ్ల వా 6.05 ప్రాంతీయ వా 6-15 గ్రామ॥ కార్యక్రమం 7 తెలుగు వా 7-15 గీతావళి-ఎం. దుర్గాప్రసాద్ 7-30 నా జీవితంలో విస్మరించడానికి వీలులేని సంఘటనలు-ఉపాధ్యాయిని - ((ప్రసంగం)- కె. వెంకటరాజు 7.45 ఎ వలె 9 ఆంగ్ల వా 9-15 మలయా (ఆంగ్ల ప్రసంగం) కె. సి. అరుణ్ 9-30 (గ్రామ భేదం-అభోగిరాగం జి. ఎస్. దండపాణి-వీణ 9-45 తమిళ ప్రసంగం 10 ఎ వలె ప్రసార సమాప్తి

హైదరాబాదు

ఉ॥ 6-50 సుప్రభాత్ 7 తెలుగు వా 7-15 ఎ. ఆర్. వెంకటరామన్ 7.45 కన్నడ వా 8 ఆంగ్ల వా 8.15 హిందీ వా 6.30 ఖయాల్ 8.45 భజన్.

మ॥ 12.30 ఘజల్ (రి) 12.50 మరాటీ వా 1 శ్రీసంసార్ 1-45 వేణువు (రి) 1-50 తెలుగు వా 3-45 పాఠశాల.

సా॥ 5-15 జపిర్ లతీఫ్-సితార్ 5-30 గ్రామసీమ బాగ్దుమహా పనితీలు-బద్దపండులకీళ-((ప్రసంగం) గీతావళి (రి) శిరోమణి రామాయణపఠనం 7 తెలుగు వా 7-15 గ్రామసీమ చార్ మినార్ ((ప్రసంగం) 7-45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు 7-50 అపూర్వరాగ కీర్తనలు-బింజమూరి వరదరాజ అయ్యంగార్-8-50 ప్రసార సంగీత్ (ఢిల్లీ) 9 ఆంగ్ల వా 9-15 ఉర్దు వా 9-30 యాంత్రికపురోగమనము-రాజగిరి (రూపకం) 9 50 ఎ. ఆర్. రెంకటరామన్ 10 జపీర్ లతీఫ్-సితార్ 10-15 ఖయాల్ 10.30 ప్రసార సమాప్తి.

వేఘసందేశ కావ్యపఠనం

విజయనగరం, సెప్టెంబరు 4: మహారాజా కళాశాలలో వాగ్వర్ధనీ

వరంగల్ వైద్యుని ఇంటిలో చోరి

వరంగల్, సెప్టెంబర్ 9: గడచిన సంవత్సరం డా॥ టి. సూర్యనారాయణమూర్తిగారింటిలో దాదాపు రు 800-విలువచేయు నొక్కుమ్, నగదు చోరీఅయిన సందర్భంలో శ్రీ పెడియ్య అనువతిను అనుమానంపై పోలీసు అరెస్టు చేశారు. ఆతనివద్ద కొంత కొంతసొత్తు మాత్రమే లభించి ఈ పట్టణ పోలీసు అధికారులు యీ నేరపరిశోధన హైదరాబాదు క్రైంబ్రాంచ్‌కు అప్పగించగా శ్రీ ఎ. సత్యనారాయణ అను ఇన్‌స్పెక్టర్ పరిశోధన కొనసాగించారు.

తెలివాడ, గుంటూరు, మద్రాసు, హైదరాబాదు పీలువు నమునరించి రాకపోకలు

కవి పండిత పండితుడు శాస్త్రి శర్మ, వైద్య వాదవృత్తి ప్రసంచి ప్రఖ్యాతి "నవరత్నకల్ప" కవి పెట్టినవాడు ఇండియాలో వి ముఖ్య నగరాలకు ప్రతినెల విస్తరించు

* విజయవాడ-2 *

ప్రకటనలు 12 తేదీ, పెరికంపాలెం. సుమతి బిల్డింగ్, గాంధీనగర్. ఫోన్ : 286

1 * గుంటూరు *

ప్రకటనలు 13-ఎ తేదీ, ఉదిపి శ్రీ కృష్ణ బిల్డింగ్, స్టేషన్ రోడ్డు ఫోన్ : 181.

2 * మదరాసు *

ప్రకటనలు 14, 16 అంబాసిడర్ హోటల్ 154, మౌంట్ రోడ్, ఫోన్ : 86928

హైదరాబాదు

ప్రకటనలు 20 తేదీ, కాజీమహల్ హోటల్ కింగ్ కోఠీరోడ్, ఫోన్ : 5581.

సంప్రదింపు వేళలు: ఉ॥ 7-30 నుండి మ॥ 12-30 వరకు, సా॥ 4-0 నుండి రాత్రి 7-30 వరకు విలువైన వైద్య సలహా పొందుడు. వేళలకవ్వకుండుటకు విమానంలో వెళ్లగలరు.

"నవరత్న కల్ప" వాడండి.

నత్రాలు, మాటిక్కాలు, ముక్కాలు, బిగడాలు, పక్షవాతము, గోపేదికమలు, ఏలమలుటవగైరా కొమ్మిది విలువగలరాక్షి కలవినది.

నరమల బలహీనత, అజీర్ణవ్యాధులు, పోదకాలు, భగందరము, బొల్లి, నాడీ వ్రణము, మూలవ్యాధి, ఉబ్బసం, రక్తదోషం దీర్ఘవ్యాధులు నూత్నవ్యాధులు బోగొట్టి, దీర్ఘారోగ్యం ఇచ్చుటలో పాటిలేనిది.

ఉచిత బిటురేవరుకు వ్రాయండి.

NAVRATNA KALPA PHARMACY
Mulundur City, (India)
Grams: "NAVRATT"

అమెరికా అధ్యక్ష ఎన్నికలు: డెమాక్రాట్ల పక్షం తరపున ఉపాధ్యక్ష అభ్యర్థి శ్రీ కెఫావర్, అధ్యక్ష అభ్యర్థి శ్రీ స్టీవన్‌సన్.

రైతులు ఉపవృత్తులు సమకూర్చుకోవాలి

చిత్తూరుజిల్లా పర్యటనలో మంత్రుల సలహా

చిత్తూరు, సెప్టెంబర్ 7: రాష్ట్రంలో ఒక చెంపన అధికవర్షాలు, వరదలతో ప్రజలు బాధపడ్తుండగా యీ ప్రాంతంలో వానలు కురవనందుకు వ్యవసాయశాఖ మంత్రి శ్రీ కందుల ఓబులరెడ్డి, విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి శ్రీ గౌతు లచ్చన్న యీ జిల్లా పర్యటనలో విచారం ప్రకటించారు. కోళ్లు పెంపకం, తేనెటీగల పరిశ్రమవంటి చిన్న పరిశ్రమలను నడిపి ఆర్థిక స్థితిగతులను బాగుచేసుకోడానికి ప్రయత్నించమని రైతులకు సలహా చెప్పారు.

శ్రీయుతులు, బి. ఎన్. వెంకట సుబ్బారెడ్డి, టి. గోపాలకృష్ణశుప్త, యన్. పి. చెంగల్వరాయనాయుడు, పి. రాజగోపాల్‌నాయుడు, చల్లా సుబ్బారాయుడు, ఎమ్. వి. పాపన్న గుప్త, టి. పి. రాజన్, మురాద్ షా మొదలైనవారు వెంటరామంత్రులు బి. కొత్తపేట గ్రామానికి వెళ్ళారు.

శ్రీ కె. కోటిరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో మంత్రులకు పంచాయతీ బోర్డు, ఉపాధ్యాయులు, రైతులు సన్మాన పత్రాలు సమర్పించారు. ఈ ప్రాంతంలో వర్షాలు కురవనందుకు వ్యవసాయశాఖ మంత్రి విచారం ప్రకటించారు. చిత్తూరు సమీపంలో కోళ్ల పెంపకం కేంద్రాన్ని సక్రమంగా వినియోగించుకోమని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఇంకా ఇట్లా అన్నారు: "పరిశ్రమలను ఏర్పాటు చేసే సందర్భంలో మీ ప్రాంతానికి అధిక ప్రాముఖ్యమివ్వాలనే ప్రభుత్వం సంకల్పం. ప్రభుత్వంతో సహకరించమని విజ్ఞప్తి మీ ప్రాంతంలో పశువైద్య కేంద్రాన్ని ఏర్పాటు చేసే విషయమై సహాయపడ్తాను. ఈ ప్రాంతంలో ప్రభుత్వం చేపక్కరుకాణాలను ఏర్పాటు చేయిస్తుంది"

అటుతరువాత విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ లచ్చన్న ప్రసంగిస్తూ సన్మానపత్రంలో అడిగిన కోరికలన్నీ న్యాయంగానే ఉన్నాయి గాని డబ్బుదిచిక్కుగా ఉన్నదన్నారు. గ్రామసీమలకు ముఖ్యంగా వెనుకపడిన ప్రాంతాలకు విద్యుచ్ఛక్తి సప్లయి చేసే పథకాలకు ప్రభుత్వం అధిక ప్రాముఖ్యం ఇస్తుందని వివరించారు.

పలమనేరులో

పలమనేరులో మంత్రులకు శ్రీ ఎస్. ఎమ్ రత్నం, టి. ఆర్. గౌడు, రామలింగయ్యగారలు, పంచాయతీ అధ్యక్షుడు శ్రీ నారాయణస్వామినాయుడు స్వాగతం చెప్పారు. మంత్రులకు శ్రీ టి. పి. రాజన్ విందు చేశారు.

శ్రీ కె. కోటిరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో తాలూకా పట్టణ కాంగ్రెసు సంఘాలతరపున శ్రీ డి. ఆర్. కృష్ణన్, పంచాయతీబోర్డు తరపున శ్రీ నారాయణస్వామినాయుడు సన్మానపత్రాలు సమర్పించారు.

ఈ ప్రాంతంలోని అనావృష్టి పరిస్థితులను ముఖ్యమంత్రికి వివరిస్తామని మంత్రులు అన్నారు.

పుంగనూరు తాలూకా కీలపట్ల గ్రామంలో దుర్వినలు తియారుచేసే వారు మంత్రులకు విజ్ఞప్తిని సమర్పించారు.

బైరెడ్డిపల్లెలో

మంత్రుల రాకసందర్భంలో బైరెడ్డిపల్లె గ్రామంలో పంచాయతీబోర్డు, కాంగ్రెసు సంఘాలు కలసి సభను ఏర్పాటుచేసినవి

బైరెడ్డిపల్లె సర్కిల్‌లో జాతీయ వికాస కార్యక్రమాలు అమలుజరిగే ఏర్పాటుచేయించమని కోరుతూ శ్రీ ఓబులరెడ్డి లచ్చన్న గారలకు కాంగ్రెసు వారు విజ్ఞప్తిని సమర్పించారు

ప్రజలు ఓపికపట్టి ఒక్కొక్క పేపనులయ్యేందుకు ప్రభుత్వంతో సహకరించాలని శ్రీ ఓబులరెడ్డి విజ్ఞప్తి చేశారు ఇంకా ఇట్లా అన్నారు: "కొంచెం ఓపికపట్టమని కోరినంతమాత్రాన ప్రభుత్వం మందకొడిగా ఉన్నదని అనుకోకండి. మన ఆర్థిక స్తోమతులో బాల్పిమాత్రమే మనం సాధించిన అభివృద్ధి ఏమంత తక్కువదికాదు. కోళ్ళ పెంపకం, తేనెటీగల పరిశ్రమవంటి వాటిద్వారా ఆర్థిక స్థితిగతులను బాగుచేసుకోడానికి ప్రయత్నించమని రైతులకు విజ్ఞప్తి"

అతరువాత విద్యుచ్ఛక్తిశాఖమంత్రి శ్రీ గౌతు లచ్చన్న ప్రసంగించుతూ ప్రతిపనికీ ప్రభుత్వంపై ఆధారపడకుండా చిన్నచిన్న పనులుచేసి అభ్యున్నతిని సాధించమని ప్రజలకు విజ్ఞప్తి చేశారు:

చల్లగానిపల్లె గ్రామంలో మంత్రులకు శ్రీ ఆర్. ఎస్. రెడ్డి విందుచేశారు.

చిప్పాపాలెం గ్రామంలో మంత్రులకు శ్రీ గోగినేని వెంకటేశ్వరరావు విందు చేశారు. అక్కడి బంగారు గనులను పరిశీలించారు.

కుప్పంలో

కుప్పం గ్రామంలో మంత్రులకు శ్రీయుతులు రామబ్రహ్మం, రామప్ప మొదలైనవారు స్వాగతం చెప్పారు. శ్రీ కోటిరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో తాలూకా పట్టణ కాంగ్రెసు సంఘాల తరపున మంత్రులకు సన్మానపత్రాలను సమర్పించారు

శ్రీ ఓబులరెడ్డి ప్రసంగించుతూ రైతులు కేవలం ప్రభుత్వంమీద నే ఆధారపడక స్వయంపోషక విధానాలను అవ్వేషించాలని అన్నారు. అటవీ ప్రాంతాలలోని గ్రామాల రైతులకు సహాయంచేసే విషయం సానిక శాసన సభ్యులతో సంప్రదిస్తానన్నారు.

అటు తరువాత విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ గౌతు లచ్చన్న మాట్లాడూ ప్రజలు కొంచెం ఓపికపట్టే ఒకదాని తరువాతి మరొకటిగా పాకార్యాలు ఒనగూర్చుతని చెప్పారు. కుప్పంలోని చందనపుకొయ్య పరిశ్రమ కేంద్రాన్ని మంత్రులు చూచారు.

గుడివాడ పురపాలక సంఘం

ఉపసంఘాలు

గుడివాడ, సెప్టెంబరు 9: శ్రీ మున్నలూరి వెంకటపరమేశం ప్రార్థనతో అధ్యక్షతన నిన్న జరిగిన పురపాలక సంఘ సమావేశంలో వివిధ ఉపసంఘాలకు యీ దిగువవారిని ఎన్నుకొన్నారు.

అప్రీళ్ల ఉపసంఘం

పోలాసి. దేవయ్య, పూడిపోలీసు, భాగవతుల సూర్యప్రకాశరావు, కలారి వాసుభూషణం, మహమ్మద్ ఇబ్రహీం, శిష్టా సీతారామాంజనేయశాస్త్రి, ముసునూరి కస్తూరిబాయి, పోలాసి దేవయ్య (సమావేశకర్త).

ప్రజారోగ్య ఉపసంఘం

కె. సత్యనారాయణరావు, డా॥ నూ. శ్రీరాములు, మహమ్మద్ ఇబ్రహీం, శ్రీమతి మద్దిరంగనాయకమ్మ, యమ్. కస్తూరిబాయి, కె. నాగభూషణం, చో॥ సుబ్బారావు, డా॥ నూ శ్రీరాములు (సమావేశకర్త).

టౌనుప్లానింగు ఉపసంఘం

కె సత్యనారాయణ, డా॥ నూ. శ్రీరాములు, యమ్. అమ్మలస్వామి, పూడిపోలీసు, చో॥ సుబ్బారావు, యమ్. వి. యన్. బ్రహ్మానందం.

విద్యా ఉపసంఘం

చో॥ సుబ్బారావు, సూర్యప్రకాశరావు, మద్ది రంగనాయకమ్మ, ము. కస్తూరిబాయి.

ఆక్రమణల ఉపసంఘం

కె. సత్యనారాయణరావు, శిష్టా సీతారామాంజనేయశాస్త్రి, పూడిపోలీసు, పోలాసి దేవయ్య, డా॥ నూ. శ్రీరాములు.

విద్యుద్దీపాల ఉపసంఘం

శిష్టా సీతారామాంజనేయరావు, కె సత్యనారాయణరావు, భా. సూర్యప్రకాశరావు, యమ్. అప్పలస్వామి, పి. దేవయ్య.

శ్రీ సీతారామబ్రహ్మం పార్కులోని పద్మగడ్డిని గోసంరక్షణ సంఘానికి ఉచితంగా ఇవ్వడానికి లారీలను పట్టణం హద్దులోని రోడ్డుప్రక్కన నిలుపుట నిషేధించడానికి తీర్మానించారు.

సమావేశ ప్రారంభంలో, మహబూబ్‌నగర్ రైలుప్రమాదంలో మరణించినవారి కుటుంబాలకు సానుభూతి ప్రకటించి మృతులపట్ల గౌరవ పురస్సరంగా కొంతసేపు సమావేశం వాయిదా వేశారు. (స్వ. వి.)

పోలీసు ఉత్సవాలు

బాంగ్‌కాక్, సెప్టెంబరు 8: ఆక్టోబరు 13 వ ఇక్కడ జరిగే పోలీసుదినోత్సవాలను చూడడానికి 11 ఆసియా దేశాల ఉన్నత పోలీసు ఉద్యోగులు హాజరుకాబోతున్నారు. వీరిలో భారతి, పాకిస్తాన్. బర్మా, ఇండోనీషియా దేశాలుకూడా పాలొంటున్నాయి.

కుష్ఠురోగులు

జినీవా, సెప్టెంబరు 8: ప్రపంచంలో దాదాపు ఒక కోటి ఇరవై లక్షల కుష్ఠురోగులు ఉన్నారనీ, వీరిలో చాలమంది వ్యాధులను రెండు మూడు సంవత్సరాలలో బాగుచేయించ వచ్చునని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది

ప్రభుత్వసిబ్బందిచేత ఇంట్లో పనిచేయించుకున్న ఉద్యోగి

ప్రావిడెంటు ఫండునుంచి రూ 100 కోత

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9: రక్షణశాఖకు చెందిన ప్రత్యేక పోలీసులు ప్రభుత్వోద్యోగులలో అవినీతి నివారణ కోసం 1956 జూలై నెలలో పెట్టిన అభియోగాలలో 15 మందిపై చర్య తీసుకొనడమైనది. అందులో 6 గురు గెజిటెడు ఉద్యోగులు, 5 గురు నాన్ గెజిటెడు ఉద్యోగులున్నారు. ఒక నాన్ గెజిటెడ్ ఉద్యోగిని పదవినుంచి తొలగించారు.

దక్షిణ రైల్వేకు చెందిన ఒక డిస్ట్రిక్టు మెకానికల్ ఇంజనీరు తన బంధువులకు ఉద్యోగాలు యిచ్చినందున, రైల్వే సిబ్బందిని తన ఇంట్లో పనిచేయడానికి వినియోగించుకొన్నందుకు, అతని ప్రావిడెంటు ఫండులో రూ. 100 బిగబట్టుకున్నారు.

ధన్‌బాద్‌లోని టెలిగ్రాఫు శాఖకు చెందిన ఒక అధికారి ప్రభుత్వధనాన్ని అపహరించినందుకు ఒక సంవత్సరం ఇంక్రిమెంటు నిలిపివేశారు.

హీరాకుడ్‌కు చెందిన ఒక సబ్‌డివిజనల్ ఆఫీసరుకు, ఒక సూపర్‌వైజరుకు దొంగలెక్కలు వ్రాసినందుకు హెచ్చరిక చేశారు.

కలకత్తాకు చెందిన మూడు సంస్థలపైన, బొంబాయికి చెందిన మూడు సంస్థలపైన, ఢిల్లీకి చెందిన ఒక సంస్థపైన ఎసుమతి దిగుమతి లైసెన్సులను దొంగతనంగా పృష్ఠించినందుకు, చర్య తీసుకున్నారు.

సోవియట్ భూగోళ శాస్త్రవేత్త మరణం

మాస్కో, సెప్టెంబరు 8: ప్రముఖ సోవియట్ భూగోళ శాస్త్రవేత్త శ్రీ ఒట్టో షెమిత్ 65 వ ఏట మరణించారు. విమానంలో ఉత్తర ధ్రువాన్ని చేరిన మొట్టమొదటి వ్యక్తి ఈయన. అంతేకాక, బాల్టిక్ సముద్రంనుంచి పసిఫిక్ మహాసముద్రానికి ఆర్కిటిక్ మహాసముద్రం ద్వారా త్రోవను కనిపెట్టిన మొదటి వ్యక్తి.

ఈయన ప్రముఖ గణితశాస్త్రజ్ఞుడు కూడా. శ్రీ ఇవాన్ పాపనిన్ వంటరాగా. ఉత్తరధ్రువ ప్రాంతానికి విమానాన్ని నడపమని ఈయన 1936 లో ఉత్తర్వు చేశాడు. అప్పటినుంచి ఈయన ప్రముఖ వ్యక్తిగా పేరుపొందారు. ఈయన అంతే అయినప్పటికీ, స్టాలిన్ చివరి కాలంలో ఈయనను విస్మరించారు.

నాగపూర్ ఆంధ్రా క్లబ్ భవనం

నాగపూరు, సెప్టెంబరు 8: విశ్వవిద్యాలయ గ్రంథాలయ సమీపంలో 111 సెంట్ల భూమిని క్లబ్ భవన నిర్మాణార్థం ఉచితంగా ప్రభుత్వం యిచ్చినందుకు ఆంధ్ర క్లబ్ సభ్యులు తమ కృతజ్ఞత వెల్లడించారు.

నాగపూరు హైకోర్టు మాజీ న్యాయమూర్తి కీ॥ శే॥ శ్రీ కాపలేంద్రరావు స్మృత్యర్థం ఒక పెద్ద మందిరాన్ని నిర్మించాలని నిర్ణయించారు.

శ్రీ యన్. డి. కృష్ణారావు

హైదరాబాదు, సెప్టెంబరు 9: ప్రస్తుత ఆంధ్ర హైకోర్టు న్యాయమూర్తి శ్రీ యన్. డి. కృష్ణారావు కూడా ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా ఉంటారు. శ్రీ ఎ. విశ్వనాథశాస్త్రి త్వరలోనే ఉద్యోగ విరమణ చేస్తారు. అంతవరకూ ఆయన న్యాయమూర్తిగానే వ్యవహరిస్తారు. (స్వ. వి.)

ఎల్లోరా, అజంతా

ఔరంగాబాద్, సెప్టెం 8 అజంతా ఎల్లోరా శిల్పాలను దర్శించడానికి వివిధ తరగతుల ప్రజలు అమితంగా వస్తున్నారనీ, వీరిలో గ్రామ ప్రజలు అధికంగా ఉన్నారనీ, పురాతన శిల్పాలవల్ల వారు తప్పక ఉత్సాహం చెంది, కృషి చేయగలరనీ ఈ సమాచారం పరిశీలిస్తున్న లండన్ విశ్వవిద్యాలయాధ్యాపకుడు శ్రీ కార్లింగ్‌టన్ తెలిపారు. హైందవ సంస్కృతిని విలిపిన ఈ గుహలకు తగు రక్షణ కల్పించాలనీ, భారతీయ విశ్వవిద్యాలయాలలో ఈ సంస్కృతి అధ్యయనానికి ప్రత్యేక సదుపాయాలు కలుగజేయాలనీ కూడా ఆయన రాజకీయ నాయకులకు విజ్ఞప్తి చేశారు.

కరీంనగరం హిందీ ప్రేమా మండలి

కరీంనగరం, సెప్టెంబరు 4: హిందీ భాషాభిమానుల సమావేశం మొన్న శ్రీ వేమూరి ఆంజనేయశర్మ అధ్యక్షతన సమావేశమైనారు శ్రీ చంద్రభిక్షపతి వీరభద్రరావు ఇంతవరకుజరిగిన కృషిని సమీక్షించారు. అధ్యక్షుడు మాట్లాడుతూ హిందీవ్యాప్తికి మహాత్ముడు సాగించిన కృషిని తెలిపారు. శ్రీ కె. ఆనందరావు, శ్రీ మేడేపల్లి ఆంజనేయశాస్త్రి ప్రసంగించారు.

నిన్న జరిగిన సమావేశంలో హిందీ ప్రేమీమండలికి అధ్యక్ష కార్యదర్శులుగా శ్రీ బి. పార్థసారథి శ్రీ జి. గౌరెమ్‌ను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులు శ్రీ కె. వి. నరసింగరావు, శ్రీమతి రంగమ్మ ఓబులరెడ్డి, సహాయ కార్యదర్శులు, శ్రీ వీరభద్రరావు, శ్రీమతి వాగలక్ష్మీదేవి, సభ్యులు 17 మంది.

ఆంధ్రలో యాత్రా సౌకర్యాల వృద్ధి

రు. 5 లక్షల కేటాయింపు

కర్నూలు, సెప్టెంబరు 10: రాష్ట్రంలో ముఖ్యమైన పుణ్యక్షేత్రాలకు, చరిత్రప్రసిద్ధి కెక్కిన ప్రదేశాలకు, చిత్రి, శిల్పకళా నిలయాలుగా ఖ్యాతిపొందిన ప్రాంతాలకు, యాత్రా సౌకర్యాలను అభివృద్ధిచేసి ఎక్కువమంది వెళ్ళేట్లు చూడాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఆ ప్రదేశాలలో విశ్రాంతి భవనాలను, రహదారీ బంగళాలను నిర్మించడానికి ద్వితీయ పంచవర్షప్రణాళికలో రు. 5 లక్షలు కేటాయించాలని మంత్రివర్గం నిర్ణయించింది.

యాత్రా సౌకర్యాభివృద్ధి పథకం వివరాలు. అమరావతిలో విశ్రాంతి భవనం: దీనికయ్యే 2½ లక్షలు పూర్తిగా కేంద్ర రవాణాశాఖవారే భరిస్తారు.

అమరావతిలో మధ్యతరగతి యాత్రికులకు విశ్రాంతి భవనం: ఇందుకు అయ్యే రు 1 లక్షలో కేంద్ర ప్రభుత్వం భరించాలి.

ఈ దిగువవాటి అన్నింటికి అయ్యే ఖర్చు పూర్తిగా రాష్ట్రప్రభుత్వం భరిస్తుంది. సింహాచలంలో విశ్రాంతి భవనం గుంటూరు మండలం: నాగార్జునకొండ వద్ద రహదారీ బంగళా రు 5 వేలు ఎత్తిపోతలవద్ద రహదారీ బంగళా, పాశ్చాత్యఫక్కీలో ఒక హోటలు రు4 వేలు.

కర్నూలుమండలం: శ్రీశైలంలో రహదారి బంగళా (25 వేలుఅంచనా) పాశ్చాత్య ఫక్కీలో ఒక హోటలు 45 వేలు మహానందిలో రహదారీ బంగళా, పాశ్చాత్య ఫక్కీలో ఒక హోటలు: 50 వేలు అహోబలంలో రహదారీ బంగళా పాశ్చాత్య ఫక్కీలో ఒక హోటలు: 45 వేలు అనంతపురం మండలం: లేపాక్షిలో రహదారి బంగళా, పాశ్చాత్య ఫక్కీలో ఒక హోటలు రు 50 వేలు పెనుకొండలో రహదారి బంగళా పాశ్చాత్య ఫక్కీలో హోటలు: రు 65 వేలు.

ముఖ్యమంత్రి కార్యక్రమం

కర్నూలు, సెప్టెంబరు 10: ముఖ్యమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి, మహబూబ్‌నగర్ వద్ద రైలు ప్రమాదం జరిగిన చోటికి 15 వ తేదీన వెళ్ళి వస్తారు. 15 వ తేదీన ఉదయం హైదరాబాదు వస్తారు. ఆ సాయంకాలం తెలంగాణా రచయితల మహాసభ ప్రారంభిస్తారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులైన డా॥ నూరి భగవంతం దర్శిస్తారు.

హైదరాబాదులో గృహపతి విషయం ప్రత్యేధికారియైన శ్రీ చల్లా నరసింహంతో మాట్లాడి, 16 వ తేదీన శ్రీకాకుళంజిల్లా పర్యటనకు బయలుదేరుతారు.

మైకాగని కార్మికుల సంఘం

గూడూరు, సెప్టెంబరు 2: మైకాగని కార్మికులకు ఉదయం శ్రీ యస్. సీతారాం అధ్యక్షతను సమావేశమై "భారతీయ మైకా మజ్దూరు సంఘం" అనే పేరుతో ఒక ప్రత్యేక సంఘాన్ని ఏర్పరచుకున్నారు.

భారతీయ మజ్దూరు సంఘ కార్యదర్శి శ్రీ డి. బి. తేంగ్డీ ప్రారంభోపన్యాసమిస్తూ కార్మికులు తమ హక్కులనూ బాధ్యతలనూ సరిసమానంగా గుర్తించాలన్నారు. దేశంలో ఉత్పత్తి అయ్యే మైకాను ఇక్కడే వినియోగపడే అవకాశాలను కల్పించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

నూతన సంఘానికి తాత్కాలికంగా దిగువ సభ్యులతో ఒక కార్యవర్గాన్ని ఏర్పాటుచేశారు. శ్రీయుతులు యస్. సీతారాం (అధ్యక్షుడు), యం. రాధాకృష్ణ రెడ్డి (కార్యదర్శి), కె. వి. సుబ్బయ్య (సహాయ కార్యదర్శి), వి. యస్. శర్మ (కోశాధికారి) పి. రాధాకృష్ణమూర్తి, జి. వి. సుబ్బయ్య, యన్. కృష్ణయ్య, యం. పాపయ్య, కె. సుబ్బయ్య, గుడువాంచం, ఆర్. తిరిపాలయ్య (సభ్యులు)

వెనుకబడిన జాతుల కార్యకర్తలు

విజయవాడ, సెప్టెంబరు 10: ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన జాతుల కార్యకర్తల సమావేశం యీ నెల 14వ విజయవాడ ఆంధ్రరత్న భవనం (రాష్ట్ర) కాంగ్రెసు ఆఫీసులో మధ్యాహ్నం 2 గంటలనుంచి జరుగుతుంది. శ్రీ ప్రగడ కోటయ్య అధ్యక్షతన వహిస్తారు.

చీనా కమ్యూనిస్టు పార్టీ నిర్మాణ సంస్కరణ

పెకింగ్, సెప్టెం 9: చీనా కమ్యూనిస్టు పార్టీలో అధికారాన్ని వికేంద్రీకరించి మరికొంత ప్రజాస్వామ్యం ప్రవేశపెట్టడానికి, సమిష్టి నాయకత్వముపై కొంత అదుపు విధించడానికి వారం రోజులలో జరగనున్న చీనా కమ్యూనిస్టు పార్టీ 8 వ కాంగ్రెస్ ప్రయత్నిస్తుంది.

ఈ పార్టీ కాంగ్రెసు సమావేశమై ఇప్పటికే పదేళ్ళయింది.

పొగాకు మార్కెట్ సంఘ ఎన్నికలు

రైతుసంఘం నిర్ణయం

గుంటూరు, సెప్టెంబరు 8: పొగాకు క్రయవిక్రయసంఘం ఎన్నికలలో రాజకీయ భేదాభిప్రాయాలు పాటించకుండా రూపొందించే కనీస కార్యక్రమాన్ని అమోదించే అభ్యర్థులను బలపరచాలని జిల్లా రైతుసంఘం మొన్న నిశ్చయించింది. శ్రీ మాదాల నారాయణస్వామి అధ్యక్షతన సమావేశం జరిగింది. కనీస కార్యక్రమం రూపొందించి, అభ్యర్థులను సంప్రతించటానికి శ్రీయుతులు, కొల్లా వెంకయ్య, మాదాల నారాయణస్వామి, మొక్కపాటి వుస్తానరావు, మన్నవ శేషయ్య, కరణం రంగారావులతో ఒక ఉపసంఘం నియమించారు.

కాలుదారీ పట్టాన్ని విమర్శిస్తూ సమగ్ర వ్యవసాయ సంస్కరణలు ప్రారంభించాలని అభ్యర్థించారు.

రాజకీయ బాధితులకు ప్రాజెక్టుల బంజర్లు

గుంటూరు, సెప్టెం 8: జిల్లా బందరు రైతు సంఘం శ్రీ నడింపల్లి నరసింహారావు అధ్యక్షతన సమావేశమై పేదల ఆక్రమణ క్రింద వున్న బంజరును రాజకీయ బాధితులకివ్వడం నిలుపుదల చేయాలని, రొంపేరు ప్రాంతంలో మిగిలిన భూములను పేదలకు పర్యటాటు చేయాలని కోరుతూ తీర్మానించింది. కొండవీటివారిపాలెం ప్రాంతంలో అరెస్టయిన రైతులను విడుదల చేయాలని కోరారు. ప్రాజెక్టు బంజర్లుకూడా రాజకీయబాధితులకివ్వడం పట్ల విచారం ప్రకటించారు. ఈ నెలలో ఖర్చులో గా సమస్యను పునఃపరిశీలించాలని అభ్యర్థించారు.

ఆంధ్రలో పంటలు

కర్నూలు, సెప్టెం 10: ఆంధ్రరాష్ట్రంలో గత జూన్ 25 వ తేదీవరకు 60200 ఎకరాలలో గోసుపంట సాగుచేశారు. వెనుకటి సంవత్సరం పంట నీళ్ళిస్తేనే పోల్చితే యీ సంవత్సరం పంట 6 పాళ్లు ఎక్కువ. ఈ పెరుగుదలకు కౌలుమాన పరిస్థితి అనుకూలంగా ఉండడమే కారణం.

కర్నూలు కడప చిత్తూరు జిల్లాల్లో యీ పంట నీళ్ళిస్తేనే వెనుకటి సంవత్సరంలాగా నే ఉంది. శ్రీకాకుళం, విశాఖపట్నం, పశ్చిమ గోదావరి, కృష్ణ, నెల్లూరు జిల్లాలలో ఎక్కువైంది. ఇతర జిల్లాలలో తగ్గింది. 400 పౌనులు బరువు గల 146200 బేళ్ళ గోసువార యీ పాలులో పండింది. గోసువార ధరలు దిగువ కేంద్రాలలో యీవిధంగా ఉంది.

గోసువార 500 పౌనుల బారువ 1 కి 1956 జూన్‌మాసంలో విజయవాడలో రూ. 146, విజయనగరంలో 131-4-0, నిరుటి ధరలకంటే యిది 5.8, 10.7 పాళ్లు తక్కువ.

పొగాకు అభివృద్ధి నిపుణుల సంఘం

శ్రీ రఘురామయ్య అధ్యక్షతన సమావేశం

కలకత్తా, సెప్టెంబరు 10: పొగాకు అభివృద్ధి నిమిత్తం, తొమ్మిదిమంది సభ్యులతో ప్రభుత్వం నియమించిన నిపుణుల సంఘం పొగాకు మంత్రి శ్రీ కొత్తి రఘురామయ్య అధ్యక్షతన యిక్కడ సమావేశం ప్రారంభించింది.

పశ్చిమ బెంగాల్, వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్, కలకత్తా టీడీ పొగాకు వర్తకుల సంఘం ప్రతినిధులు కొన్ని పొగాకు వ్యాపార సంస్థలవద్ద ఈ సంఘం సాక్ష్యాన్ని సేకరించింది.

అధ్యక్షునితోపాటు, శ్రీ ఎం. నాగేశ్వరరావు (ఆంధ్ర శాసనసభ్యుడు), శ్రీయుతులు ఆబూ బకర్, శ్రీ ఆర్. ఎ. పాటిల్, మహమ్మద్ ఆయూబ్, ఘూలాభాయ్ పటేల్, ఆర్. ఎన్. మిశ్రా యివారే సమావేశానికి హాజరయ్యారు.

పొగాకుమీద పన్ను విధించటానికి

విశాఖజిల్లా అభివృద్ధి ప్రణాళికోత్సవం

విశాఖపట్టణం, సెప్టెంబరు 6: సంక్షేమ విస్తరణ ప్రణాళిక ద్వితీయ వార్షికోత్సవం జిల్లాకలెక్టరు శ్రీ యన్. కె. కౌమత్ అధ్యక్షతను బాలచెరువు గ్రామంలో జరిగింది. శ్రీమతి కౌమత్ పతాకోత్సవం జరిపి పిల్లలకు బహుమతులు పంచిపెట్టారు.

సమావేశకర్త శ్రీమతి దిగువుర్తి జానకీ బాయమ్మ వార్షిక నివేదిక సమర్పించారు. శ్రీ దిగువుర్తి రామప్పామి ప్రజలకు ప్రణాళికను గూర్చి వివరించారు.

బాలబాలికలు వినోద కార్యక్రమాలను నిర్వహించారు.

మధ్యప్రదేశ్ గవర్నర్ శ్రీ భోగరాజు పట్టాభి సీతారామయ్య, ఆంధ్ర ప్రణాళికల మంత్రి శ్రీ కళా వెంకట్రావు, శ్రీ చక్రవర్తి రాజగోపాలాచారి ప్రభృతులు సందేశాలు పంపారు.

ఆంధ్రలో యాత్రా సౌకర్యాల వృద్ధి

రు. 5 లక్షల కేటాయింపు

కర్నూలు, సెప్టెంబరు 10: రాష్ట్రంలో ముఖ్యమైన పుణ్యక్షేత్రాలకు, చరిత్రప్రసిద్ధి కెక్కిన ప్రదేశాలకు, చిత్రి, శిల్పకళా నిలయాలుగా ఖ్యాతిపొందిన ప్రాంతాలకు, యాత్రా సౌకర్యాలను అభివృద్ధిచేసి ఎక్కువమంది వెళ్ళేట్లు చూడాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఆ ప్రదేశాలలో విశ్రాంతి భవనాలను, రహదారీ బంగళాలను నిర్మించడానికి ద్వితీయ పంచవర్షప్రణాళికలో రు. 5 లక్షలు కేటాయించాలని మంత్రివర్గం నిర్ణయించింది.

యాత్రా సౌకర్యాభివృద్ధి పథకం వివరాలు. అమరావతిలో విశ్రాంతి భవనం: దీనికయ్యే 2½ లక్షలు పూర్తిగా కేంద్ర రవాణాశాఖవారే భరిస్తారు.

అమరావతిలో మధ్యతరగతి యాత్రికులకు విశ్రాంతి భవనం: ఇందుకు అయ్యే రు 1 లక్షలో కేంద్ర ప్రభుత్వం భరించాలి.

ఈ దిగువవాటి అన్నింటికి అయ్యే ఖర్చు పూర్తిగా రాష్ట్రప్రభుత్వం భరిస్తుంది. సింహాచలంలో విశ్రాంతి భవనం గుంటూరు మండలం: నాగార్జునకొండ వద్ద రహదారీ బంగళా రు 5 వేలు ఎత్తిపోతలవద్ద రహదారీ బంగళా, పాశ్చాత్యఫక్కీలో ఒక హోటలు రు4 వేలు.

కర్నూలుమండలం: శ్రీశైలంలో రహదారి బంగళా (25 వేలుఅంచనా) పాశ్చాత్య ఫక్కీలో ఒక హోటలు 45 వేలు మహానందిలో రహదారీ బంగళా, పాశ్చాత్య ఫక్కీలో ఒక హోటలు: 50 వేలు అహోబలంలో రహదారీ బంగళా పాశ్చాత్య ఫక్కీలో ఒక హోటలు: 45 వేలు అనంతపురం మండలం: లేపాక్షిలో రహదారి బంగళా, పాశ్చాత్య ఫక్కీలో ఒక హోటలు రు 50 వేలు పెనుకొండలో రహదారి బంగళా పాశ్చాత్య ఫక్కీలో హోటలు: రు 65 వేలు.

ముఖ్యమంత్రి కార్యక్రమం

కర్నూలు, సెప్టెంబరు 10: ముఖ్యమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి, మహబూబ్

గంటల పంచాంగం

శ్రీదుర్ముఖ సం॥ భాద్రపద శు॥ అష్టమి 1956 సం॥ సెప్టెంబరు 12 బుధవారం బు॥ అష్టమి 18.48 త్యే 18-43 వర్జ్యం 22-39 ల 24-26 కు. శు॥ నవమి సెప్టెంబరు 13 గురువారం గు॥ నవమి 21-1 మూ ల 16.30 వర్జ్యం 14-43 ల 16-30 కు వర్జ్యం రా 3-18 ల 5-6 కు.

ఆంధ్రపత్రిక

ఒరు లేయని యొసరించికి
పరవశ సుప్రియుడు తన మనంబున కగు ల
నొడంబడ నవిసేయుటకునికి
పరాయణుడు పరమదర్శపరమంబులెల్లన్
(మహాభారతము)

శ్రీ దుర్ముఖ సం॥ భాద్రపద శు॥ అష్టమి
బుధ వారం

పాకిస్తాన్ కేంద్ర మంత్రివర్గం

ముస్లింలీగ్ సభ్యత్వానికి, పాకిస్తాన్ ప్రధానమంత్రి పదవికి శ్రీ మహమ్మదాలీ రాజీనామా ఇచ్చారు. వారంరోజుల క్రితమే పాకిస్తాన్ కేంద్రశాసన సభలోని సంకీర్ణపక్షం శ్రీ మహమ్మదాలీలో విశ్వాసం వున్నట్లు ప్రకటించింది. కేంద్ర శాసనసభలోని 80 మంది సభ్యులలోనూ 41 మంది శ్రీ మహమ్మదాలీ నాయకత్వాన్ని బలపరిచారు. వీటన్నింటినీ గమనించే పాకిస్తాన్ రిపబ్లిక్ అధ్యక్షుడు కేంద్ర మంత్రి వర్గాన్ని పునర్నిర్మింపమని శ్రీ మహమ్మదాలీని కోరారు. కాని అందుకు శ్రీ మహమ్మదాలీ సమ్మతించలేదు. మార్గాంతరం లేక అధ్యక్షుడు శ్రీ ఇస్కందర్ మీర్జా అవామీ లీగ్ నాయకుడు శ్రీ సురవర్దీని మంత్రివర్గాన్ని ఏర్పరచమని ఆహ్వానించారు. శ్రీ సురవర్దీ, అధ్యక్షుని ఆహ్వానాన్ని అంగీకరించి "సుస్థిర ప్రభుత్వాన్ని" ఏర్పరచడానికి పూనుకున్నారు. వీరి ప్రయత్నాలు ఎంతవరకు ఫలిస్తాయో కేంద్ర శాసనసభ సమావేశం జరిగిన తరువాతగాని తెలియదు. కేంద్ర శాసనసభలోని ముస్లింలీగ్ సభ్యులుగాని, రిపబ్లికన్ పక్షం సభ్యులుగాని శ్రీ సురవర్దీ నాయకత్వాన్ని అంగీకరించే అవకాశం అంతగా లేదు. మంత్రివర్గాన్ని తిరిగి ఏర్పాటుచేయమని రిపబ్లికన్ పక్షం శ్రీ మహమ్మదాలీని కోరింది. శ్రీ సురవర్దీ పట్ల ముస్లింలీగ్‌కు సానుభూతి గాని అభిమానంగాని లేదు.

పశ్చిమ పాకిస్తాన్‌లోని ప్రతిపక్షాలన్నీ చేరి ఏకపక్షంగా ఏర్పడుతున్నవి. పశ్చిమ పాకిస్తాన్ సమాఖ్యను విచ్ఛిన్నం చేసి, వెనుకటి రాష్ట్రాలను పునరుద్ధరించడానికి ఈ క్రొత్తపక్షం ప్రయత్నిస్తుంది. ఈ క్రొత్త పక్షం నిర్మాణానంతరం పశ్చిమ పాకిస్తాన్‌లోని రిపబ్లికన్ పక్షం ఎంతకాలం అధికారంలో వుంటుందో చెప్పడం సాధ్యంగాదు. ఈ పరిస్థితులలో డాక్టర్ ఖాన్ సాహెబ్ పక్షంవారు కేంద్ర శాసనసభలో వారి వైఖరిని మార్చుకొని శ్రీ సురవర్దీని సమర్థింపవచ్చును. అలా గాక రిపబ్లికన్ పక్షం పూర్వంవలెనే శ్రీ మహమ్మదాలీ నాయకత్వాన్ని బలపరిస్తే శ్రీ సురవర్దీ మంత్రివర్గం సుస్థిరంగా వుండడం అసంభవం. ఈ వ్యవహారాల్లో ముస్లింలీగ్‌కు స్థానం లేకుండా పోయింది. ముస్లింలీగ్ ఈ స్థితికి రావడానికి కారణాలను శ్రీ మహమ్మదాలీ వివరించారు. లీగ్ నాయకత్వంపై వీరి విమర్శకు లీగ్ నాయకులు ఎవ్వరూ ఇంతవరకూ తృప్తికరమైన సమాధానం ఇవ్వలేదు. శ్రీ మహమ్మదాలీ రాజీనామావల్ల, శ్రీ సురవర్దీ పాకిస్తాన్ మంత్రివర్గ నిర్మాణానికి అంగీకరించడంవల్ల పాకిస్తాన్‌లో కట్టుదిట్టమైన రాజకీయపక్షం ఏర్పడ్డానికి అవకాశం కలిగింది. తూర్పు పాకిస్తాన్‌లో కొత్తగా ఏర్పడిన అవామీలీగ్ మంత్రి వర్గం శాసనసభ విశ్వాసాన్ని పొందకలిగితే కేంద్రంలోనూ, తూర్పు పాకిస్తాన్‌లోనూ ఒకే పక్షం అధికారంలోవుండవచ్చు. ప్రస్తుతం అవామీలీగ్ నాయకులు కేంద్ర, తూర్పు పాకిస్తాన్ శాసనసభల విశ్వాసాన్ని పొందకలిగినా, సభ్యుల విశ్వాసాలు నిలకడగా వుండడం లేనందున, మంత్రివర్గాల మార్పు కొద్దికాలానికే అవసరం కావచ్చు.

ఈ పరిస్థితులలో అధ్యక్షుడు శ్రీ ఇస్కందర్ మీర్జా కేంద్ర, రాష్ట్రీయ శాసనసభలను రద్దుచేసి పాకిస్తాన్ అంతటా ఎన్నికలు జరిపించడం ఎక్కువ ప్రయోజనకరంగా వుంటుంది. రాష్ట్రాల్లో గాని, కేంద్రంలోగాని ఏ ఒక పక్షానికి తగినంత సంఖ్యాబలం లేనందువల్ల సుస్థిర ప్రభుత్వాలు ఏర్పడ్డం లేదు. శాసనసభ సభ్యుల్లో పక్షాల మార్పుకూడా ప్రబలమవుతున్నది. శ్రీ సురవర్దీ మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసి, ఆ మంత్రివర్గం సుస్థిరంగా వుండేటట్లు చేసుకోకలిగితే పాకిస్తాన్ చరిత్రలో క్రొత్త అధ్యాయం ప్రారంభం కాగలదు. కాని ప్రస్తుతం పరిస్థితులు, క్రిందటి అయిదారు సంవత్సరాల సంఘటనలు చూస్తే శ్రీ సురవర్దీ పాకిస్తాన్‌లో సుస్థిర మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయగలరా అనేఅనుమానం కలుగుచున్నది. ఏమైనా వారి ప్రయత్నాలు ఫలించాలనే ప్రజాస్వామ్యంలో విశ్వాసం గలవారందరూ ఆశిస్తున్నారు.

ప్రతిజీవినీ ఆదరించాలి

స్వామి శివానంద సందేశం

హృషీకేశం, సెప్టెంబరు 8: "మానవుడు సర్వజ్ఞాని. మరణ రహితుడు. సత్యం, నిజాయితీ, వ్యక్త పరచుట ద్వారా మోక్షాన్ని వెంటనే పొందగలడు. ప్రతి జీవినీ ప్రేమించి, ఆదరించడమే మానవుని కర్తవ్యం." స్వామి శ్రీ శివానంద సరస్వతి మహారాజ్ తమ 70 వ జన్మదిన సందేశంలో ఆదేశిస్తున్నారు. ఇంకా ఇలా చెపుతున్నారు.

"ఊహలు, చేతలు, మాటలు వీటిల్లో ఏకీభావం వుండాలి వ్యక్తిత్వం పూర్తిగా వికసించాలంటే యిది సరియైన మార్గం. నిద్ర మానవుని అలసట తీర్చేందుకు, వానిని పునరుజ్జీవింప చేసేందుకు ప్రకృతిప్రసాదించిన ఉత్తమ సాధనం. రోజుకు పెక్కుసార్లు అందరి ఆత్మను పేనే, పేనే నమస్తాన్ని. సర్వంలో సర్వం నేనే అని ప్రతివారు ఉచ్చరించాలి. కపటం దుష్టత్వం తలపెట్టరాదు. నిర్మలత్వం అవసరం. సంతోషం, శాంతి అప్పుడే లభిస్తాయి."

"మానవుడు భగవంతుని బిడ్డ. యోగిగా జ్ఞానిగా, భగవంతునిగా ఈ ప్రపంచంలో విరాజిల్లవలసిన బాధ్యత మానవునిపై వున్నది. మానవజన్మ ఉద్దేశము యిదే."

ఉత్తమ చిత్రాలకు వినోదపు పన్ను వద్దు

మద్రాసు, సెప్టెంబరు 11: ఉత్తమ చిత్రాలకు ప్రభుత్వం ధృవపత్రాలిస్తున్నది కాబట్టి అలాటి చలన చిత్రాల ఉత్పత్తిని ప్రోత్సహించటానికి, వాటి ప్రదర్శనపై వినోదపు పన్ను మినహాయించాలని భారతి, రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతూ సినిమా పాంథికి నిపుణుల సంఘ కార్యవర్గం తీర్మానం చేశారు.

సూయజ్ సమస్య:

(1వ పేజి 8వ కాలం తరువాయి)

ఆహ్వానపత్రంలో స్పష్టపరిచింది.

రాయబారానికి ఆధారం లేదని బ్రిటన్ భావం

లండన్, సెప్టెంబర్ 10: ఈజిప్టు ప్రతిపాదన గమనిస్తే, రాయబారాలకు ఆధారం సూచించినట్లు కనపడ్డం లేదని బ్రిటిష్ విదేశాంగశాఖ అధికారి ఒకరు వ్యాఖ్యానించారు.

ఈ జిప్టు ఆహ్వానం కైరోలో బ్రిటిష్ రాయబార కార్యాలయానికి నిన్నటే అందింది.

ఈజిప్ట్ వ్యాపారం పశ్చిమ రాజ్యాలనుంచి తూర్పుకు మరలింపు

కైరో, సెప్టెంబరు 10: ఈజిప్టు ఇకనుంచి తన వ్యాపారాన్ని డాలర్, స్టెర్లింగ్, ఫ్రాంక్ ప్రాంతాలనుంచి రష్యా, యుగోస్లావియా, చీనా, తూర్పు యూరప్, జపాన్ దేశాలకు మరలించడానికి ప్రయత్నిస్తుందని "అల్ అహ్రం" పత్రిక తెలుపుతోంది.

ఈ సందర్భంలో ఒక కార్యక్రమం తయారు చేయడానికి నిన్న ప్రభుత్వం ఒక ఆర్థిక సమావేశం జరిపింది.

ఈజిప్టు స్టెర్లింగ్ నిలవలను కొన్ని దేశాలు స్తంభింపచేసి నందువల్ల, ఆ దేశాలనుంచి దిగుమతులను నిలిపివేయవలసి వచ్చింది. యితర దేశాలనుంచి సరుకు దిగుమతి చేసుకోవలసి వస్తోంది. ప్రస్తుతానికి ఈజిప్టు పారిశ్రామిక యంత్రాలను మాత్రం దిగుమతి చేస్తుందని వాణిజ్య మంత్రి అన్నారట.

సూయజ్ ఉద్యోగుల స్వదేశ ప్రయాణం

పారిస్, సెప్టెంబరు 10: సూయజ్ కాలువపని చేస్తున్న యూరోపియన్ ఉద్యోగులు స్వదేశాలు వెళ్లిపోయారని ఈజిప్టు అధికారులను అడిగిన సంగతి తమకు తెలియదని సూయజ్ కంపెనీ అధికారి ఒకరు అన్నారు:

రేపు కంపెనీ కార్యవర్గం సమావేశమయి పరిస్థితిని చర్చిస్తుంది.

లండన్‌లో మంతనాలు

సమితికి పిర్యాదుపై భిన్నాభిప్రాయాలు

లండన్, సెప్టెం 10: సూయజ్ సమస్యపై ఇకమీదట తీసుకోవలసిన చర్యల విషయమై ఇవాళ ఇక్కడ బ్రిటిష్ ఫ్రెంచి ప్రధాన మంత్రులు, విదేశ మంత్రులు చర్చలు ప్రారంభించారు.

పరిస్థితులు తీవ్రమై పరిణమించి నప్పుడల్లా బ్రిటన్ ఫ్రాన్స్‌ల మధ్య మైత్రి బలపడుతూ వస్తోందని, ఫ్రెంచి ప్రధాని శ్రీ గైమోలే విశేషంగా అన్నారు.

సూయజ్ సమస్యను సమితిలో చర్చకు తేవాలా వద్దా, ఏ పరిస్థితుల్లో సైనిక బలప్రయోగం అవసరమౌతుంది, సూయజ్‌లో పనివారులను పనిచెయ్యమని చెప్పాలా లేక స్వకీయం వచ్చెయ్యమని ఆదేశించాలా, ఈ మొదలైన విషయాలను ఇప్పుడు చర్చిస్తున్నారు.

లండన్ సూయజ్ పరిభాధ్యక్షుడు శ్రీ సెల్విన్ లాయిడ్‌కు కైరో చర్చలపై నివేదించడానికి శ్రీ మెంజీస్, ఇవాళ లండన్ వచ్చారు.

బ్రిటిష్, ఫ్రెంచి మంతనాలు రేపు కూడా జరుగుతాయనుకుంటున్నారు.

అయితే అమెరికన్ ప్రభుత్వంతో కూడా సంప్రదించనిదే బ్రిటన్ ఫ్రాన్స్‌లు ఏ నిర్ణయాలు తీసుకోవనే అందరి అభిప్రాయం.

బ్రిటిష్ ఫ్రెంచి చర్చలపై రేపు శ్రీ ఈడెన్ తిమ మంత్రిమండలికి వివరిస్తారు.

బ్రిటిష్ పార్లమెంటు సూయజ్ సమస్యపై లుధవారంనాడు చర్చ ప్రారంభిస్తుంది.

బ్రిటిష్ ప్రభుత్వం లండన్ సూయజ్ సభికు సంబంధించిన అనేక పత్రాలను అధికార పత్రంలో రేపు ప్రకటిస్తున్నారు.

సంగతులు లోకానికి విశద మైనాయి

అమెరికా స్వీడెన్ ప్రతినిధులతో సహా ఇవాళ లండన్ వచ్చిన శ్రీ మెంజీస్ విలేకరులతో ప్రసంగిస్తూ, కైరో చర్చలు విఫలమైనట్లు కిందటిబుధవారం నాడే తెలిసిపోయిందన్నారు.

అంతర్జాతీయ యాజమాన్యం విధించాలంటూ 18 రాజ్యాలు చేసిన సూచన కూడా న్యాయమైనదని శ్రీ మెంజీస్ అభిప్రాయపడ్డారు. ఇందులో ఈజిప్టు జాతీయ హక్కులను అతిక్రమించినదేమీ లేదన్నారు. ఈజిప్టుకు అధికారం హక్కు ఉన్నాయని అందరూ ఒప్పుకుంటూనే ఉన్నారట.

ఇంత కృషీ చేసి, సమస్య మళ్లీ మొదటికి — అంటే లండన్ సభికు నుంచు పరిస్థితికి-రావడం చాలా దురదృష్టం అని శ్రీ మెంజీస్ అన్నారు.

అయితే తమ దౌత్యంవల్ల, సంగతులను లోకానికి స్పష్టంగా విశదీకరించడం మేలయిందన్నారు.

కైరోలో పరస్పరం పంపుకున్న పత్రాల ప్రచురణద్వారా, ప్రజలు స్పష్ట అభిప్రాయాలు ఏర్పరచుకోడానికి వీలు కలిగిస్తుందన్నారు.

సమితి పరిశీలన అనవసరం

ఫ్రెంచి రాయబారి అభిప్రాయం

వాషింగ్టన్, సెప్టెంబరు 10: సూయజ్ సమస్యను ఐక్యరాజ్య సమితిలో చర్చించడం అనవసరం అని ఫ్రాన్స్ అభిప్రాయి పడుతోందని అమెరికాలోని కొత్త ఫ్రెంచి రాయబారి శ్రీ అల్ఫాండ్ ప్రకటించారు. ఈ విషయంలో తమకు బలమైన వాదం లేదన్నారు.

శ్రీ అల్ఫాండ్ ఇవాళ అమెరికా విదేశమంత్రి శ్రీ డలెస్‌ను కలుసుకుని 50 నిమిషాలసేపు మాట్లాడారు.

అయితే చర్చకు వాళ్ళేషణంలో భద్రతా మండలికి వెడుతుందని శ్రీ అల్ఫాండ్ అన్నారు.

బలప్రయోగం సర్వత్రా జర్జింపవలసిందే కాదనీ, అప్పుడప్పుడు అది అనివార్యం కావచ్చునీ అన్నారు.

డలెస్ ఆశాభంగం

18రాజ్యాల పథకాన్ని శ్రీ నాసర్ నిరాకరించడంవల్ల తమకు తీవ్ర ఆశాభంగం కలిగిందని శ్రీ డలెస్ అన్నారు. పరస్పర సహకారం కోసం అనునయ బుద్ధితో చేసిన ప్రతిపాదనలను శ్రీ నాసర్ నిరాకరించారన్నారు.

స్పానిష్ పథకం పట్ల అమెరికా మొగ్గు

న్యూయార్క్ సెప్టెంబరు 10: 18రాజ్యాల పథకాన్ని శ్రీ నాసర్ ఎలాగూ నిరాకరిస్తాడని అమెరికన్ ప్రభుత్వం ముందు అనుకున్నదే కాని, ఇందువల్ల ఆశ్చర్యం ఎవరికీ కలగలేదు.

సూయజ్ రవాణా నిర్వహణకు ఈజిప్టు ఒక అంతర్జాతీయ సంఘాన్ని నియమించాలంటూ స్పెయిన్ చేసిన ప్రతిపాదనపట్ల అమెరికా ఇప్పుడు మొగ్గుచూపుతున్నదని తెలుస్తోంది.

నాసర్ నిరాకరణవల్ల పరిస్థితి ప్రమాదకరంగా పరిణమించిందని శ్రీ మెంజీస్ ప్రకటించిన అభిప్రాయంతో అమెరికాలో ఎవరూ ఏకీభవించడంలేదు.

అయితే ఈ సమయంలో యూరోపియన్ ఉద్యోగులను తొలగించేస్తే, రవాణామాత్రం స్తంభించి పోతుందని భయపడుతున్నారు.

ఇంకా రాయబారాలు జరపకుండా ఎవరూ ఎటువంటి చర్యలూ తీసుకోడం మంచిదికాదని అభిప్రాయ పడుతున్నారు. ఎవరేచర్యలు తీసుకున్నా ప్రపంచమంతటా పాశ్చాత్య రాజ్యాల పట్ల వైముఖ్యం ఏర్పడక మానదు.

డలెస్ కొత్త రాజీపథకం

మరో రాజీపథకం తయారు చెయ్యడానికి శ్రీ డలెస్ ప్రయత్నిస్తున్నారని కొందరు చెప్తున్నారు. అయితే మరో అంతర్జాతీయ సభవల్ల పెద్దప్రయోజనం ఏమీ ఉండకపోవచ్చని డలెస్ అభిప్రాయపడుతున్నారట.

భద్రతామండలికి ఫిర్యాదు చేసే యత్నాలపై అధికారికత్వ వార్త తెలియడంలేదు.

బ్రిటిష్ పత్రికల వ్యాఖ్యానం

లండన్, సెప్టెంబరు 10: ప్రధాని, ముస్లింలీగు సభ్యత్వాలకు ఒకే మారుగా శ్రీ మహమ్మదాలీ ఇచ్చిన రాజీనామా పై బ్రిటిష్ పత్రికలు వ్యాఖ్యానిస్తూ, పాకిస్తాన్ అభివృద్ధికి లీగు అవరోధం కల్పిస్తోందని పేర్కొన్నాయి.

'మాంచెస్టర్ గార్డియన్' పత్రిక ఇలా వ్రాసింది: "పాకిస్తాన్ అవతరణకు కారణమున్న ప్రఖ్యాతిని లీగ్ పొందింది. కాని దేశంలో ఈ పక్షం చరమదశలో ఉంది. భారత కాంగ్రెసు పక్షంలో లోపాలున్నా, ఆపక్షం భారతదేశంలో మన్నననను పొందుతోంది. కాంగ్రెసు సంస్థపు శ్రీ నెహ్రూ ఐన్నెముకగా ఉన్నందువల్లనే ఇది సాధ్యమైంది. ఐతే భారత దేశం శ్రీ నెహ్రూను స్తుతించింది. కాని శ్రీ మహమ్మదాలీని మాత్రం పాకిస్తాన్ స్తుతించలేదు."

"పాకిస్తాన్ భవితవ్యం అంతా అయోమయంగా ఉంది. తూర్పు బెంగాల్ కూ, కేంద్రానికీ ఇదివరలో ఉన్న తగాదా తిరిగి విజృంభిస్తోంది. ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని నెలకొల్పలేని దేశంలో నియంతృత్వ పరిపాలనా విధానం ఏర్పడుతుందనీ, ఇందువల్ల తగిన రక్షణ చర్యలు తీసికోవాలనీ భారతదేశం భావిస్తోందంటే-ఎలాంటి తప్పూ కనపించడం లేదు. పాకిస్తాన్‌లో ఇప్పుడు ఏర్పడిన పరిస్థితికి తిక్కిన బాగాదీ రక్షణ ఒడంబడికే రాజ్యాలు కూడా వేరే కారణంవల్ల అందోళన చెందుతాయి"

పాకిస్తాన్‌లో పదమర్లైన నాయకులు లేకపోవడం కన్నా, అక్కడి ప్రజాస్వామ్య విధానం ఇంకా శైశవ దశలోనే ఉన్నందువల్ల ఇలాంటి అవాంతర పరిస్థితులు ఏర్పడుతున్నాయని 'టైమ్స్' పత్రిక వ్రాసింది.

సమితి చర్చకు రష్యా సుముఖం

మాస్కో, సెప్టెం 10: సూయజ్ సమస్యను ఐక్యరాజ్య సమితి చర్చించడం రష్యాకు సమ్మతే అని మాస్కో రేడియో వ్యాఖ్యాతి ఒకరు ప్రకటించారు.

బలప్రయోగం, బెదిరింపులవల్ల పరిష్కార సాధ్యంకాని ఈ సమస్యను మెంజీస్ సంఘం శ్రీ నాసర్‌తో చర్చించడం అసమంజసం అని ఇతడు వ్యాఖ్యానించాడు.

బెదిరించి కార్యం సాధించే పద్ధతి విఫలమైందన్నాడు.

సూయజ్ సమస్య శాంతియుతంగా పరిష్కరించ వలసిందేకాని మార్గాంతరం లేదు. సమస్య ప్రతిపత్తితో కాకుండా బలంచూపి, చాటుగా చాటుగా మంతనం జరిపి గుప్త పాయల వల్ల సాధించేది కాదిది.

రవాణా స్వేచ్ఛను మాత్రమే సమితి చర్చించాలని వ్యాఖ్యాతి అన్నాడు.

కైరో చర్చల పట్ల ఇరాన్ ప్రతినిధి తృప్తి

కైరో, సెప్టెం 10: కైరో చర్చల ఫలితాలు తమకు తృప్తి కలిగించాయని ఇరాన్ ప్రతినిధి స్వదేశం వెళ్లిపోతూ ప్రకటించారు.

శాంతియుత సమాలోచనలే తప్ప మార్గాంతరం లేదనీ, సమితి చర్చించడం మేలనీ వీరన్నారు. ఇంకా పరిస్థితి కేవలం అల్లా ఆధీనంలో ఉందన్నారు.

భారత రాయబారితో నాసర్ ప్రసంగం

కైరో, సెప్టెం 11: ఈజిప్టు అధ్యక్షులు శ్రీ నాసర్ భారత రాయబారి శ్రీ ఆలియావర్ జంగ్‌తో నిన్న రాత్రి గంటసేపు సంభాషించారు.

సమితికి ఈజిప్ట్ ఆహ్వానం

న్యూయార్క్, సెప్టెం 11: సూయజ్‌లో రవాణా స్వేచ్ఛకోసం 1888 ఒప్పందాన్ని సమీక్షించే సదస్సుకు అంతర్జాతీయ సమావేశం జరపాలంటూ ఈజిప్టు ప్రతిపాదనను సమితి ప్రతినిధి కార్యదర్శి శ్రీ హామర్షెల్డుకు అందచేశారు.

పాక్ మంత్రివర్గం

(1వ పేజి 1వ కాలం తరువాయి)

జిల్లాలో పరిపాలనా విధానం సక్రమ మార్గంలో ఉండగలదనీ యునైటెడ్ ప్రోగ్రెసివ్ పక్ష కార్యదర్శి శ్రీ పులిందా అన్నారు.

తూర్పుపాకిస్తాన్ మంత్రివర్గ విస్తరణ

తూర్పుపాకిస్తాన్ మంత్రివర్గ విస్తరణ సమస్య వచ్చే 14వ తేదీతో సమాప్తికాగలదని తెలుస్తోంది. అధికారుల కరాచీనుంచి ఇక్కడకు శ్రీ సురవర్దీ వస్తున్నారు. మంత్రివర్గాన్ని పదకొండు వరకూ పెంచాలని అవామీలీగ్ కార్యవర్గం నిశ్చయించింది.

కాంగ్రెసు సభ్యులు శ్రీయుతులు మనోరంజన్‌ధార్, శరత్ చంద్రమజుందార్, యునైటెడ్ ప్రోగ్రెసివ్ పార్టీ నాయకుడు శ్రీధీరేంద్రదత్తా ఆదాడు మంత్రివర్గ సభ్యులుగా ప్రమాణం స్వీకరిస్తారని తెలుస్తోంది. మంత్రివర్గంలో చేర్చుకోవలసిన సభ్యుని విషయంలో ఏకగ్రీవ తీరగతుల సమాఖ్యపక్షం ఇంకా నిర్ణయించలేదు. మంత్రివర్గానికి పార్లమెంటరీ, రాజకీయ కార్యదర్శులు అయితేగా ఉండరని మంత్రివర్గ సభ్యుల ద్వారా తెలుస్తోంది.

ప్రంట్ నాయకత్వానికి సర్కార్ రాజీనామా

తూర్పుపాకిస్తాన్ శాసనసభలోని యునైటెడ్ ఫ్రంట్ నాయకత్వానికి మాజీముఖ్యమంత్రి శ్రీ అబూహుసేన్ సర్కార్ రాజీనామా ఇచ్చినట్లు తెలుస్తోంది.

ఖాన్‌సాహెబ్ వ్యతిరేకం?

లాహోరు, సెప్టెంబరు 11:- పాకిస్తాన్ ప్రధానిగా సురవర్దీని ఆహ్వానించడానికి రిపబ్లికన్ పక్ష నాయకుడు డా॥ ఖాన్ సాహెబ్ ఈమధ్యనే వ్యతిరేకించారని కరాచీ పత్రికలు ప్రకటించాయి. 'విశ్వసనీయ వర్గాల' ద్వారా అందిన వార్తలని పేర్కొంటూ, శ్రీ సురవర్దీని ఆహ్వానించడానికి డాక్టర్ ఖాన్ సాహెబ్ నిశ్చితంగా వ్యతిరేకిస్తున్నారని ఈ పత్రికలు వ్రాశాయి.

ప్రధానిపదవికి శ్రీ సురవర్దీని ఆహ్వానిస్తే రిపబ్లికన్ పక్ష నాయకత్వానికి రాజీనామా ఇస్తానని కూడా శ్రీ ఖాన్ సాహెబ్ ఒకసారి హెచ్చరించారట. సురవర్దీ నాయకత్వంలో అవామీలీగ్‌తో కలిసి మిశ్రమ మంత్రివర్గం ఏర్పాటుచేసే విషయాన్ని పరిశీలించడానికి రిపబ్లికన్ పక్షం ఈ రోజు ఉదయం కరాచీలో సమావేశం అయింది. సుస్థిరప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడానికి తనకు అవకాశాలున్నాయని శ్రీ సురవర్దీ తెలిపారు. ఇలాంటి పరిస్థితిలో కేంద్రంలో ఏర్పడే ఎలాంటి మిశ్రమ పక్షంలోనూ ముస్లింలీగుపక్షం చేరేవుకాశంలేదని పక్ష సభ్యులు అంటున్నారు.

కేంద్ర శాసనసభలో శ్రీ సురవర్దీ తూర్పు పాకిస్తాన్ నుంచి ఎన్నికైన ఇరవైమంది సభ్యులు సమర్థిస్తారు. వీరిలో 18 మంది అవామీ లీగ్ సభ్యులు. ఏడుగురు అల్ప సంఖ్యాకులు రిపబ్లికన్ పక్షానికి చెందిన సభ్యులు ముప్పదిమంది ఉన్నారు. వీరిలో 27 గురు పశ్చిమ పాకిస్తాన్‌నుంచీ, తక్కిన ముగ్గురూ తూర్పు పాకిస్తాన్ మంత్రీ ఎన్నికయ్యారు.

నేడే ప్రమాణ స్వీకారం

నిర్ణీత కార్యక్రమం ప్రకారం శ్రీ సురవర్దీ మంత్రి వర్గం రేపు ప్రమాణస్వీకారం చేయాలి. అలా జరిగే పక్షంలో మంత్రి వర్గంలో తూర్పు పాకిస్తాన్‌నుంచి ఎన్నికైన అల్ప సంఖ్యాకుల ప్రతినిధులు కూడా ఉండడం ఖాయం.

రిపబ్లికన్, అవామీ లీగ్ పక్షాల ప్రముఖ నాయకులు నేడు కరాచీకి, లాహోర్, ఢాక్కాలనుంచి విమానాలలో బయలుదేరారు.

పాన్నూరు పంచాయతీ

తాత్కాలిక అధ్యక్షునిపై హైకోర్టు ఉత్తర్వు

విజయవాడ, సెప్టెంబరు 10:— పాన్నూరు పంచాయతీకి శ్రీ కొప్పాక వెంకయ్యను తాత్కాలిక అధ్యక్షుడు, జిల్లా పంచాయతీ అధికారిని నియమించడము, జిల్లా పంచాయతీల చట్టంలోని 26 (3) సెక్షన్ ప్రకారం చెల్లదనీ 5-వ తేదీన శ్రీయుతులు సుబ్బారావు ఆది సాంబశివరావు మరో ఆరుగురు హైకోర్టులో రిట్ దరఖాస్తు దాఖలు చేయగా, న్యాయమూర్తి శ్రీ కె. భీమశంకరం దరఖాస్తును విచారణకు అంగీకరిస్తూ, దరఖాస్తుపై నిర్ణయం జరిగేవరకు తాత్కాలిక అధ్యక్షుడుగా వ్యవహరించవద్దని శ్రీ కొప్పాక వెంకయ్యను ఆదేశిస్తూ ఉత్తర్వు జారీ చేశారు.

గోవాఖైదులోని భారతీయులు

ఎన్నికలలో నిలబడే సమస్య

ఢిల్లీ, సెప్టెంబరు 21: గోవాలో నిర్బంధంలో ఉన్న భారతీయ పౌరులు వచ్చే ఎన్నికలలో ఓటు చేయడానికీ, అభ్యర్థులుగా నిలబడడానికీ అవకాశాలను ప్రభుత్వం పరిశీలిస్తోందని లోక్ సభలో శ్రీ కామత్ అడిగిన ప్రశ్నకు న్యాయశాఖామంత్రి శ్రీ బిశ్వాస్ సమాధానం ఇచ్చారు.

శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ, ఎన్నికతేదీల కార్యక్రమంపై ఇంకా తుది నిర్ణయం జరగలేదనీ, నవంబరులో కార్యక్రమాన్ని ప్రకటిస్తారనీ తెలిపారు.

రాష్ట్ర నీటి వనరుల సలహా సంఘం

మదరాసు, సెప్టెంబరు 11: ఆంధ్ర రాష్ట్ర నీటి వనరుల అభివృద్ధి సలహా సంఘ సమావేశం ఈనెల 14 తే ఆంధ్ర రివిన్యూబోర్డు కార్యాలయంలో జరుగుతుంది. రివిన్యూ బోర్డు ప్రథమసభ్యుడు శ్రీ కే. యం. ఉన్నితన్ అధ్యక్షత వహిస్తారు.

బక్షీగులాంమహమ్మద్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10: భారత ప్రభుత్వంతో చర్చలు జరిపేనిమిత్తం కాశ్మీర్ ప్రధాని బక్షీగులాంమహమ్మద్ యిక్కడికి వచ్చారు.

శ్రీనగర్ రాజ్యాంగ మసాయిదా పై వీరు కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతారు.

శ్రీ సంజీవరాయ గణితావధానం

మద్రాసు, సెప్టెంబరు 10: తెలుగు మహాజన సమాజంలో శ్రీ యల్. సంజీవరాయ మొన్న గణిత అష్టావధానం జరిపారు. ఆయన గణిత శాస్త్రంలో తనకు గల అసమాన నైపుణ్యముతో పక్షుల ప్రశ్నలకు సమాధాన మిస్తూ ఆశ్చర్యం కలిగించారు. అధ్యక్షత వహించిన శ్రీ జె. వి. సోమయాజులు సమాజం తరపున రూ 116 కానుకగా శ్రీ యల్. సంజీవరాయకు ఇచ్చారు.

కార్యదర్శి శ్రీ జి. యల్. నారాయణరావు వందన సమర్పణం చేశారు.

శ్రీ సురవర్దీ మంత్రి వర్గాన్ని ఏర్పాటుచేసినట్లయితే, పాకిస్తాన్‌లో ఇది ఎనిమిదో మంత్రివర్గం ఔతుంది. ఈయన పదవీ స్వీకరణతో కేంద్ర ప్రభుత్వం నించి ముస్లింలీగ్ పక్షం మొదటి మారుగా నిష్క్రమిస్తుంది. ఇలాంటి సంఘటన పాకిస్తాన్ అవతరించిన తరువాత జరుగలేదు. గత తొమ్మిదేళ్ళలోనూ పాకిస్తాన్‌లో ఐదోమంత్రి వర్గం ఏర్పడుతుంది.

పశ్చిమ పాకిస్తాన్ సమాఖ్య

ప్రతిపక్షాల క్రొత్త సూచన

లాహోరు, సెప్టెంబర్ 10: పశ్చిమ పాకిస్తాన్‌లో ఏక రాష్ట్ర ప్రభుత్వం స్థానే మండల సమాఖ్య ఏర్పాటుచేయాలని 'పాకిస్తాన్ జాతీయ పక్షం' తీర్మానించింది. పశ్చిమ పాకిస్తాన్‌లోని ప్రతిపక్షాలన్నీ కలిసి జాతీయ పక్షంగా రూపొందిన విషయం పాఠకులకు తెలిసిందే.

ఈమండల సమాఖ్యలో నిలిచిన రాష్ట్రాలను భాషా సంస్కృతి భౌగోళిక పరిపాలనా పరిస్థితులనుబట్టి ఏర్పాటుచేస్తారు. ఖుదై ఖిద్మత్ గార్ (ఎర్ర చొక్కాదళం) అజాద్ పాకిస్తాన్, రోర్ ఖత్తూన్, ఉస్తమాన్‌ఖేల్, సింధు అవామీ లీగ్, సింధ్ హారీ పక్షాలు తమ తమ సంస్థలను రద్దు చేసుకొనడానికి కూడా అంగీకరించాయి. ఈనూతన పక్ష రాజ్యాంగాన్ని ఆమోదించడానికి నవంబరు 16 నుంచి 8 రోజులపాటు సర్వ సభ్య సమావేశం ఏర్పాటుచేసారు. ఈపక్షంలో జాతి మత కుల విభేదాలు లేకుండా అందరూ సభ్యులుగా చేరవచ్చు.

ఈపక్షాలు గత వారం రోజులుగా జరుపుతున్న సమావేశం నేటితో పూర్తి అయింది.

సంపాదకునకు లేఖలు

తెలుగు టైపురైటరు

ఆర్యా, తెలుగు టైపురైటరు యంత్రమును రాజమండ్రి వాస్తవ్యులగు శ్రీ భావరాజు వీరరాజు - పి. యస్. ప్రకాశరావుగారు సంయుక్త కృషిని గావించి, నిర్మించివారని విని బ్రహ్మానందము పొందినవాండ్లలో నేనొకడను. నిజముగా ఆ వాటి పత్రిక చూచిన ఆంధ్రులు అప్పుడవంతులు. కొన్ని దశాబ్దాల నుండి తెలుగు టైపురైటరు కొఱకు తపించిపోయిన ఆంధ్రులకు చల్లని వృక్షవలె, ఆవాటి వార్త గోచరించినది. క్రింపటి సంవత్సరము 1955 ఏప్రిలులో హైదరాబాదులో ఎవరో ఒకరు నిర్మించిన తెలుగు టైపురైటరును అక్కడి ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారు ఆవి

ఉత్తరోత్తరా భారతీయ భాషల్లోనే విద్యాబోధన

అంతతో ఇంగ్లీషు అవసరం తీరిపోదని శ్రీ నెహ్రూ అభిప్రాయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10: మున్ముందు భారతదేశంలో విద్యాబోధన ఇంగ్లీషులోకాక హిందీలోనూ ప్రాంతీయ భాషల్లోనే జరుగుతుందనీ, అయితే ఇంగ్లీషుభాషను ద్వితీయ భాషగానో, తృతీయ భాషగానో నేర్వక తప్పదనీ తమ అభిప్రాయమైనట్లు ప్రధాని శ్రీ నెహ్రూ తెలిపారు.

కాని కొన్ని ఏళ్ళకాలం ఇంగ్లీషు ద్వారానే ఆధునిక శాస్త్రవిజ్ఞాన నైపుణ్యా విషయాలను నేర్వకతప్పదని కూడా శ్రీ నెహ్రూ అన్నారు.

ఇటీవల విద్యామంత్రుల సమావేశం ప్రారంభించేటప్పుడు ప్రధాని శ్రీ నెహ్రూ ప్రస్తుతంలో ఇంగ్లీషు భాషాభ్యాసం తప్పదని ఉపన్యసించినంగుకు శేషంలో ఆ నిశ్చిత వ్యాఖ్యానాలు బయలుదేరాయి. ఇంగ్లీషుపాట, బ్రిటిష్ పాలకులు ప్రవేశపెట్టిన విద్యావిధానంపట్ల ప్రభుత్వం పూర్వ వైముఖ్యం తొలగుతూరయిందని కొందరు విమర్శించారు.

ఈ విమర్శలకు సమాధానంగా పార్లమెంటు సభ్యులైన శ్రీ రామధారీ సింగ్ దినకర్‌కు ఒక దీర్ఘ లేఖ వ్రాస్తూ ఈ విషయంపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. అదేశం 'ప్రజానీకం యావత్తు అభ్యసించ వలసిందే అయితే, పర్యవసానంగా మన భాషల్లోనే కార్యక్రమాలు సాగాలి కాని విదేశభాషద్వారా కాదు.

అయితే శాస్త్రవిజ్ఞానం, ఇంజనీరింగు వంటి సాంకేతిక విషయాలలో నైపుణ్యం, ఉన్నతిసాయి భారతీయులు సాధించాలంటే ఈ రోజున—ఈ రోజునే కాదు, కొన్ని యేళ్లవరకూ ఏదో విదేశీభాషపైఆధారపడకతప్పదు. అందువల్ల ద్వితీయ భాషగా ఇంగ్లీషు భాషాభ్యాసం విస్తారంగా బోధించక తప్పదు. విదేశీభాషల్లో ఇంగ్లీషునే ఎందుకు ఎంచారీ అంటే, అది [illegible] ప్రధానమైనదీ, మనం [illegible] అతిసులభమైనదీ కాబట్టి.

దేశం నాలుగుగోడల మధ్యే మణిగిపోకూడదు

[illegible] చెప్పాలంటే, మనం సంకు [illegible] ధోరణిలో [illegible] ప్రతికూలని [illegible] దీనిమూలంగా [illegible] మనం దూరమై [illegible] అంతరాలు [illegible] పడేప్రమాదం [illegible] మనకు [illegible] ముఖ్య అంశాలను అందరూ [illegible] పరిచయం మనకు [illegible] అవసరం. అని: 1 శాస్త్ర [illegible] సాంకేతిక విషయాలలో [illegible] ప్రపంచం పురోగమిస్తున్న అభివృద్ధిని తెలుసుకోడానికి ఇంగ్లీషు, లేదా మరో విదేశీ భాష నేర్వడం అవసరం. 2. హిందీని కాని, మరో ప్రాంతీయ భాషను కాని విద్యాబోధనకు పాఠ్యాంశంగా వినియోగించడం అవసరం. 3. ఇంగ్లీషు ద్వితీయ భాషగానో, తృతీయభాషగానో నిర్బంధంగా మాత్రం చదివించడం తప్పనిసరి.

విద్యాబోధనకు హిందీనో మరో ప్రాంతీయ భాషనో పాఠ్యాంశంగా వినియోగిస్తూ, ఇంగ్లీషును ద్వితీయ భాషగా నిర్బంధంగా మన పాఠశాలల్లో చదివించడం మంచిపద్ధతి. పాఠశాలలో ఇంగ్లీషు భాషని అర్థంచేసుకునే వరకూ నేర్పాలి. కళాశాలలో ఇంగ్లీషు నేర్పడం మొదలెట్టడం అనేది అసంభవం. విశ్వవిద్యాలయంలో [illegible] విజ్ఞానం నేర్పాలి కాని అది [illegible] విద్య కాదు.

అన్ని భాషల్లోనూ ఒకే పరిభాష

పాఠశాలల్లో హిందీలో కాని ప్రాంతీయ భాషల్లో కాని శాస్త్రీయ విజ్ఞానం, సాంకేతిక విషయాలు బోధించ గలిగితే మంచిదే, కాని శాస్త్ర సాంకేతిక పరిభాషకి సంబంధించినంత వరకూ ఒక పద్ధతిలోనే [illegible] అన్ని భాషల్లోనూ వినియోగించడం మంచిది. పైగా, అంతర్జాతీయ పరిభాషనూ, ఆ పరిభాష సంప్రదాయాలనూ కాపాడ్డం అవసరం. లేకపోతే శాస్త్ర విషయాన్ని అయోమయమై, విద్యార్థులకు విషయం లోపపడని రీతి నిర్వహించుతుంది.

పత్రికల్లో వాడకం కాదు

హిందీ భాష అభివృద్ధిని తప్పకుండా ప్రోత్సహించవలసిందే విద్యాపరంగా, పరిపాలనా వ్యవహారాలకూ [illegible] వాడవలసిందే కాని, భాషా [illegible] క్రమంగా నిర్దుష్టంగా జరగాలి, కృత్రిమంగా పత్రికల్లో [illegible]

పాఠశాలలు అవసరం

[illegible] పాఠశాలల పని పరిశీలనలో హిందీ [illegible] తాము చేయగల ప్రసంగం [illegible] ప్రమాణం విదేశీకరించారు. [illegible] భాషగా వినియోగించడం [illegible] దృష్టిలో పెట్టుకుని [illegible]

కడపజిల్లాలో నాలుగు గ్రామాలు

శ్రీ భావేకు సమర్పణ

కర్నూలు, సెప్టెంబరు 10: ఆచార్య వినోబాభావే జన్మదినోత్సవ సందర్భంలో రేపు ఆయనకు కడప జిల్లాలో 4 గ్రామాలను ఆంధ్రభూదాన సమితి సమర్పిస్తుంది.

ఆంధ్రలో ఇప్పటికి 56 గ్రామాలు, యిని నాక 67 వేల ఎకరాల భూమి లభించినట్లు సమితి ప్రతినిధి నేడు చెప్పారు.

భూదాన ప్రచార కార్యక్రమాన్ని సుశాంతి శ్రేణితో ప్రచారం చేయాలని సమితి నిశ్చయించిందని చెప్పారు.

రేపటినుంచి 20 రోజులపాటు శ్రీమతి సుశీల నయ్యగారు ఆంధ్రలో పర్యటిస్తారు. తిరువాతి ఆక్టోబరు 1 నాటికి అఖిల భారతి భూదాన పాదయాత్రి బృందంలో చేరుతారు.

జిల్లా కలెక్టరుకు వీడ్కోలు

మంగళగిరి, సెప్టెంబరు 4: జిల్లా కలెక్టరు శ్రీ భగవాన్‌దాస్ బదిలీఅయి వెడుతున్న సందర్భంలో బాపూజీ నగరం హాగీజనులు వీడ్కోలు సభ చేశారు. శ్రీ అన్నె సంజీవయ్య సన్మానపత్రం సమర్పించారు.

పిల్లల విహారవనానికి శ్రీమతి యన్. డి. కృష్ణారావు ప్రారంభం చేశారు. శ్రీ పేకాటి రెడ్డి మాట్లాడుతూ బాపూజీ నగరం నిర్మాణంలో కలెక్టరు చేసిన కృషిని ప్రశంసించారు. శ్రీ పేతి వెంకటాచలపతి మాట్లాడుతూ మహాత్ముని బోధనను పాటించాలని హరిజనులకు విజ్ఞప్తి చేశారు.

శ్రీ భగవాన్‌దాసు ప్రసంగిస్తూ అంబర్ చరఖా కేంద్రం త్వరలో ఇక్కడ నెలకొల్పుతారని అందరూ దాని ప్రయోజనం పొందాలని కోరారు. ఇతర పట్టణాలకు బాపూజీ నగరవాసులు ఆదర్శం కావాలని చెప్పారు.

బాలబాల శిక్షకుడు శ్రీ సుబ్బారాయుడుకు ఒక రజత పాత్రను శ్రీ భగవాన్‌దాసు బహూకరించారు. శ్రీమతి ప్రమీలా భగవాన్‌దాసు బాలబాలికలకు వస్త్రాలు పంచిపెట్టారు. శ్రీ యం. వి. సుబ్బారావు వందన మర్పించారు.

చౌకదుకాణాలు నెలకొల్పాలి

నేడు శ్రీ జొన్నాగుల సూర్యచంద్రరావు అధ్యక్షతన జరిగిన బహాంగ సభలో పట్టణంలో చౌకదుకాణాల ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ శ్రీయుతులు నూతిక్కి రంగారావు, వాసిరెడ్డి మల్లికార్జునరావు, ప్రసంగించారు. మిల్లు వస్త్రాలపై సుంకాలు, కవులుదారీ చట్టం విమర్శించారు. చేనేత పారిశ్రామికులు కోల పరిస్థితులను గురించి ఇతర వృత్తులలో ప్రవేశించడానికి సిద్ధంగా వుండాలని, చెప్పారు.

పాట్నాలో శ్రీ పి. వి. జి. రాజు అరెస్టు

పాట్నా, సెప్టెంబరు 11: ఆంధ్ర సోషలిస్టు పక్ష అధ్యక్షులు శ్రీ పి. వి. జి. రాజు, ఇతర పోషలిస్టు నాయకులు మొత్తం 55 మంది పూర్తి యాలూనూ జిల్లాలోని ఇతర ప్రాంతాలలోనూ సత్యాగ్రహంలో అరెస్టయినారు.

వరి జొన్నపంటల పోటీలు

కర్నూలు, సెప్టెంబరు 10: వరి జొన్న పంటల పోటీలు 1966 ఫసలీలో కూడా, అనగా 1956 జూలై 1 నుంచి 1957 జూన్ 30 వరకూ, సాగించాలని ఆంధ్ర ప్రభుత్వం నిశ్చయించింది.

గత సంవత్సరాలలో జరిపిన మాదిరే వివిధ పద్ధతులలో పాటుచేసే అన్ని రకాల వరి పంటలకు ఫిర్కా స్థాయి నుంచి బహుమతులు యిస్తారు.

జొన్న పంట పోటీలు కర్నూలు, కృష్ణ గుంటూరు, నెల్లూరు, అనంతపురం, కడప జిల్లాలలో జరుగుతాయి. ఈ పంట పోటీలలో తాలూకా జిల్లా రాష్ట్ర స్థాయిలలో బహుమతులు యిస్తారు.

కి. శే. వేపా అచ్యుతంగారు

యలమంచిలి, సెప్టెంబరు 9: కేపా రామేశంగారి సోదరుడు విజయవాడ సూపరింటెండెంటు ఇంజనీరుగా పని చేసి 1952 సెప్టెంబరు నెలలో కృష్ణా జిల్లా ప్రమాదవశాత్తూ చనిపోయిన వేపా కృష్ణమూర్తిగారి తండ్రియైన శ్రీ వేపా అచ్యుతంపంతులు ఈ నెల 7 న స్వగ్రామమైన యలమంచిలిలో చనిపోయారని తెలియజేయడానికి విచారిస్తున్నాము. వీరివయస్సు 78 సంవత్సరాలు. 1897 లో పట్టపరీక్ష ప్యాసు అయి రిజిస్ట్రేషాఖలో ప్రవేశించి, తిరుపతి సమాకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రారుగా పనిచేసి 1938 లో డిప్యూటీ కలెక్టరుగా ఉద్యోగం చాలించారు. ఇక్కడకు 4 మైళ్ళ దూరంలో వున్న మామిడివాడలో వ్యవసాయం చేసుకుంటున్నారు. వీరికి ముగురు భార్యా, యిద్దరు కుమార్లు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

మద్రాసు, సెప్టెం 11: తిరుపతి గోడౌనుల ఊరేగింపు ప్రారంభోత్సవం రాబోయే సోమవారం 17 వ తేదీ సాయంత్రం 6.30 గంటలకు 25 స్టాల్సు ముత్తయ్య ముదలియారీధిలో నడుస్తుంది శ్రీ శ్రీ ప్రకాశం సమక్షంలో జరుగుతుంది. గోడౌనులు నగరం పలుప్రాంతాలలో ఊరేగి అక్టోబరు 9 వ తేదీ తిరుమల చేరుతుంది.

పంటచేరుకు ఎంతోకాలం ఆటంకం రాదు

అణుశక్తితో సూర్యశక్తి అవసరం

ఢిల్లీ, సెప్టెంబరు 11: మన ఇళ్లలో తక్కువ ఖర్చుతో వేడి నీళ్ళు కాచుకునేందుకు సౌరశక్తిని వినియోగించే విధానాన్ని నూడ్లీలోని జాతీయ భౌతిక విజ్ఞాన పరిశోధనాలయం కనిపెట్టింది. బాళీలలోనుంచి నీళ్లుతోడేందుకు సౌరశక్తితో పనిచేసే ఒక పంపును యీ పరిశోధనాలయం నెలకొల్పుతోంది. సౌరశక్తి సహాయంతో పనిచేయగల ఉష్ణవాయుయంత్రాలను తయారుచేయడానికి కూడా ఇక్కడ పరిశోధనలు సాగుతున్నాయి.

దైనందిన జీవనంలో ఉపయోగపడే వాయుశక్తి కాని వ్యండి, అగ్నిశక్తి కాని వ్యండి, మరేశక్తి కాని వ్యండి. అన్నిటికీకూడా సూర్యశక్తిమూలం జల విద్యుద్భుత్పాదకశక్తిగానికీ కూడా తగినంతగా నీరు పరఫరా కావడానికి సూర్యునివిమాదనే ఆధారపడాలి.

అనాదిగా మనం వాడుతూన్న వంటచెరుకు. ఇప్పుడు వాడుతున్న విధంగా వాడినట్లయితే, వందసంవత్సరాలలో అది పూర్తిగా ఖర్చు అయిపోగలదని అంచనా. జలవిద్యుత్తును ఉపయోగించుకు వేందుకు కూడా కొన్ని ప్రకృతి సిద్ధమైనపరిమితులు ఉన్నాయి విద్యుదుత్పాదనకు పరమాణుశక్తిని వినియోగించేందుకు పరిశోధనలు తీవ్రంగా సాగుతున్నాయి. త్వరలో పరమాణుశక్తి మానవునికి బంటు కాగలదు.

దేశపు విద్యుత్తివసరాలలో నూటికి 80 వంతుల భాగం పరమాణుశక్తి, నూటికి 15 వంతుల భాగం సూర్యశక్తి, మిగిలిన ఐదువంతుల భాగం వంట చెరకూ తీర్చవలసిందని శాస్త్రజ్ఞులు అంచనా వేశారు. అందువల్ల విద్యుదుత్పాదకశక్తిగా సౌరశక్తి ప్రాముఖ్యాన్ని గురించి పెద్ద చెప్పనక్కరలేదు.

ఉష్ణోత్పాదనశక్తిగా, జల విశ్లేషణం వంటి రసాయనిక ప్రక్రియలలోకూడా సూర్యశక్తి ఎంతో ఉపయోగిస్తుంది. శీతీకరణ సాధనాలను తయారుచేయడంలో కూడా సూర్యశక్తిని వినియోగించవచ్చును.

సురుగు గాజు

కలకత్తాలోని కేంద్ర కాదరిశోధనా సంస్థలో సురుగు గాజును తయారు చేసేపద్ధతిని కనిపెట్టడం భారతదేశపు గృహనిర్మాణ పరిశ్రమాభివృద్ధి రంగంలో ఒక మైలురాయిగా చెప్పవచ్చును. అమెరికా, రష్యా మొదలైన దేశాలలో ఈ రకంగాజు ఇదివరకే విస్తృతంగా వాడకంలోకి వచ్చినా, ఆ గాజును తయారుచేసే విధానం రహస్యంగానే ఉండిపోయింది. అందువల్ల భారతదేశం స్వయంగా ఈ రంగంలో పరిశోధన సాగించవలసి వచ్చింది.

ఈ పరిశోధనాసంస్థ రూపొందించిన పద్ధతిలో సురుగు గాజును తయారు చేయడం ఎంతో చవుక. పెద్ద ఎత్తున వ్యాపారం నిమిత్తం ఈ సురుగు గాజును ఉత్పత్తి చేసినట్లయితే, ఒక్కొక్క ఘనపుటడుగుకు ఆరు రూపాయలకంటే ఎక్కువ ఖర్చుకాదని ఈ సంస్థ సాగించిన పరిశోధనా ఫలితాలనుబట్టి తేలింది.

మామూలు గాజుకంటే సురుగు గాజు బరువు చాలా తక్కువ, మామూలు గాజు బరువులో సురుగు గాజు బరువు సుమారు 15 వంతు ఉంటుంది. ఇది వేడినీ, లేమనూ ప్రసారం కాకుండా విరోధింపచేసేందుకు ఇంతవరకూ వాడుతున్న వస్తువులకంటే సురుగు గాజు ఎంతో ఉపయోగకరమైనదని పరిశోధనలవల్ల తేలింది. భారతదేశం వంటి ఉష్ణమండలంలో నిర్మాణ సామగ్రిగా సురుగు గాజు ఉపయోగాలను గురించి వేరే చెప్పనక్కరలేదు. భారతదేశంలో పెద్దఎత్తున ఎయిర్ కండిషనింగు (సమశీతోష్ణం) భవనాలను నిర్మించడం సాధ్యంకాదు. కనుక, గోడలకూ, ఇంటి కప్పులకూ, సురుగుగాజును ఉపయోగించినట్లయితే, గృహ నిర్మాణానికి తక్కువఖర్చు కాగలదు. ఎక్కువ సుఖాన్ని పొందవచ్చును.

ఫలాహారం

మైసూరులోని కేంద్ర ఆహార విజ్ఞాన పరిశోధనా సంస్థ పండ్లరసాల పరిశోధన ఫలితంగా, ఉసిరి, మామిడికాయల పీచు నుంచి ఉత్తమమైన సుపోషకత్వ ఆహారాన్ని తయారుచేయవచ్చునని తేలింది ఇలా తయారుచేసిన యీఫలాహారంలో "బి" విటమినులు ఉన్నాయని యీ శాస్త్ర పరిశోధనలు బుజువు చేస్తున్నాయి. ఈ ఆహారానికి మంచి రంగు సువాసన, రుచి కూడా వున్నాయి. అయితే ఈ ఆహారాన్ని తయారుచేసేటప్పుడూ, ఆతరువాత దాన్ని నిలవ ఉంచినప్పుడూ వీటిలో కొని పుష్టికరమైన పదార్థాలు హరించిపోగలవని పరిశోధనలవల తెలియవచ్చింది. అయితే ఆ పదార్థాలు హరించిపోకుండా ఆ ఆహారాన్ని ఉత్పత్తి చేయడానికి యింకా పరిశోధనలు సాగుతున్నాయి.

కొడుకా! కూతురా!

జీవోత్పత్తి శాస్త్రంలో ఇజేల్ శాస్త్రజ్ఞులు సాగిస్తున్న పరిశోధనలు గమనీయమైనవి. ఏమంటే, ఆ పరిశోధనలు జయప్రదమైనట్లయితే, స్త్రీలు గర్భిణులుగా ఉన్నప్పుడే వారికి జన్మించబోయే బిడ్డ కొడుకా కూతురా అన్న విషయాన్ని నిర్ణయించవచ్చును.

పిండకోశపు పైపొరనుంచి చెలువడే ఉమ్మనీరును పరిశోధించి పుట్టబోయే ఆడబిడ్డో, మగబిడ్డో తేల్చవచ్చునని ఇజేల్ శాస్త్రజ్ఞులు అనేక సంవత్సరాలుగా పరిశోధనలు జరిపి తెలుసుకున్నారు. వారి పరిశోధనా వివరాలు ఇటీవల ఒక శాస్త్ర పత్రికలో వెలువడాయి ఇదివరకే, ఈ రంగంలో పరిశోధనలు జరిగి, మూర్, గ్రాహం, జెల్ అనే కెనడా దేశపు వైద్యులు సాధించిన ఫలితాలుకూడా ఇజేయిల్ శాస్త్రజ్ఞులకు ఎంతో ఉపకరించాయి. ఉమ్మనీటిలోని జీవకణాలను పరిశోధించి ఇజేల్ శాస్త్రజ్ఞులు చెప్పిన జోస్యం 20 సందర్భాలలో నిజమైంది

ఈ రంగంలో ఇంతవరకూ పాగిన కృషి ఇంకా ప్రాథమిక దశలోనే ఉందని చెప్పవచ్చును పుట్టబోయే బిడ్డ కొడుకా కూతురా అన్న విషయాన్ని నిర్ధరించి, నిక్కచ్చిగా నిర్ణయించగలగడానికి ఇంకా శాస్త్ర పరిశోధనలు సాగవలసి ఉంది.

మండు వేసవిలో శీతల వాయువులు

మండు వేసవిలో భారతదేశ పీఠభూమి ప్రాంతాలుఉడికిపోతూఉంటే, అహమదాబాదు నగరానికి చలిగాలి తగలడం పరిపాటి అయింది. ఈ చల్లటి గాలులు కచ్ సింధుశాఖ 50 మైళ్ల దక్షిణంలోనుంచి వస్తున్నాయని అంటున్నారు. సముద్రతీరానికి దూరంగా ఉన్నా, అహమ్మదాబాదులో వేసవి కాలంలో ముఖ్యంగా మే, జూన్ నెలలో సాయంత్రం నాలుగు గంటల కల్లా శీతల వాయువులు వీస్తూ ఉండడం నిరతిరంగా నేతోస్తుంది. ఇందుకు కారణాలను అన్వేషించడానికి భారత వాతావరణ,పరిశోధనాశాఖపరిశోధనలు జరుపుతోంది. గత రెండేళ్ళలోనూ అహమ్మదాబాదు నగర రాష్ట్రక్రమం, ఆర్థికతలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని సేకరించి, వాటి ఆధారంగా ఈ పరిశోధనలను సాగిస్తున్నారు.

ప్రజాభిరుచులకు తగిన వస్త్రాలు

చేనేత పారిశ్రామికులు తయారుచేయాలి

చీరుకుర్తి, సెప్టెంబరు 6: కేవలం ప్రభుత్వం కలుగజేసే సదుపాయాల మీదే ఆధారపడక ప్రజాభిరుచుల కనుగుణంగా తమ మార్పులతో ఆకర్షణీయమైన వస్త్రాలను చేనేత పారిశ్రామికులు తయారుచేయాలని పనితనం చూపెట్టి మన్నికకు హామీ యివ్వాలనీ, శ్రీ ప్రకాశకోటయ్య యీనెల 2 వ జరిగిన చేనేత సహకారసంఘ, చేనేత కాంగ్రెసు సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ చెప్పారు.

ఈ కేంద్రంలో చేనేత పారిశ్రామికులు సహకార సంఘం ఏర్పరచుకుని గత 20 సంవత్సరాలలో క్రమేపీ అభివృద్ధి పొందుతూ వస్తున్నందుకు హర్షం వెల్లడించారు. చేనేత పారిశ్రామికులు చక్కని కళాశాలం కలవారని, దానిని వస్త్రాల తయారీలో చూపి ప్రజాభిమానం పొందాలని కోరారు.

శ్రీ అక్కల కోటయ్య అధ్యక్షత వహించారు. శ్రీ కడవా వెంకట సుబ్బయ్య స్వాగతమిచ్చారు.

అధ్యక్షుడు మాటాడుతూ చేనేత పరిశ్రమాభివృద్ధికి కొవలసిన పొక్కర్యాలు తెలిపారు. కొన్ని రకాల కేటాయింపు, గిట్టుబాటు ధరలకు నూలు సరఫరా, అవసరమని చెప్పారు. శ్రీ జట్ల యల్లమంద శ్రీ కడవా వెంకట సుబ్బయ్య, మాట్లాడుతూ నిర్బంధ రిజిస్ట్రేషన్ విధానం రద్దుచేయాలని కోరారు.

చేనేత యువజన సంఘం చేనేత నాయకులను సత్కరించింది.

కోస్తాలో వానలు

మద్రాసు, సెప్టెంబరు 11: రాబోయే రెండురోజుల్లో శ్రీకాకుళం విశాఖపట్నం ఉభయగోదావరులు, కృష్ణ గుంటూరు నెల్లూరు జిల్లాలలో అక్కడక్కడ జల్లులు పడతాయి. ఇతర స్థలాల్లో ఎండకొస్తుంది.

కళింగపట్నం	—	45.8	50 5
గన్నవరం	—	32.9	36.6
కాకినాడ	—	19 6	26 9
బందరు	—	31 0	35 4
నెల్లూరు	—	9 8	15 8
విజయవాడ	—	25 6	31 6
ఒంగోలు	—	18 3	20.8
రేంటచింతల	—	16 5	21.8
విశాఖపట్నం	—	19.6	21.1
అనంతపురం	—	7.2	13 3
ఆరోగ్యవరం	—	7.5	11.8
కడప	—	16.5	24 8
కర్నూలు	—	21.8	24.7
హైదరాబాదు	—	21.6	23 8
మద్రాసు (మీనం)		20 9	24 0
,, (నంగం)		17 0	21 8
బెంగుళూరు	—	11.8	14 4
బళారి	—	8.5	14.6
న్యూఢిల్లీ	—	21.1	23.4

ఆంధ్రప్రదేశ్ సచివాలయం

ప్రధాన కార్యదర్శి అధ్యర్యాన కొత్తశాఖ

కర్నూలు, సెప్టెంబరు 11: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సచివాలయంలో 13 శాఖలు ఉండాలని, యీ మధ్య ఆంధ్ర హైదరాబాదు మంత్రుల ఉపసంఘ సమావేశంలో నిర్ణయించారు ప్రధాన కార్యదర్శి అధ్యర్యంక్రింద ఉండే, సాధారణ పరిపాలనశాఖ అంటూ ఒకటి తొలిశాఖనుకూడా సృష్టించారు. ఈ శాఖలో యెన్నికలు, జనాభాలెక్కలు, సమాచారము, ప్రచారము మొదలైన విభాగాలుంటాయి. ఇదిగాక, ప్రధాన కార్యదర్శికి అభివృద్ధిశాఖ కమిషనర్ పదవి కూడా ఉంటుంది. అభివృద్ధి పాలనశాఖ కార్యదర్శి అడిషనల్ కమిషనర్‌గా ఉంటారు.

మంత్రిమండల సచివాలయ వ్యవస్థ మూలంగా ఇలా ఉంటుంది: సాధారణ పరిపాలనశాఖ: (ప్రధాన కార్యదర్శి అధ్యర్యాన ఉంటుంది) రాజకీయాలు, శాసనసభ, ఉద్యోగాలు, ఉద్యోగపరిస్థితులు, శాంతి, భద్రత, ఎన్నికలు, జనాభా లెక్కలు, గృహ వసతి కంట్రోలు, హైకోర్టువ్యాయమూర్తులు టెల్లాజడ్జీలు, సమాచారము, ప్రచారము అవినీతి నిర్మూలన న్యాయస్థానాలు, ఆ॥ భా॥ఉద్యోగాలు, హోం: పోలీసు న్యాయస్థానాలు, జైళ్లు, విదేశీ ప్రయాణానుమతి పత్రాలు

సినిమాటోగ్రాఫ్ చట్టం, తదితర చిల్లరమల్లర విషయాలు.

రెవెన్యూ: రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంపులు, ఎక్సైజు, కస్టమ్స్, కొండకీళ ఆస్తి, అమ్మకంపన్ను, జాగీర్ల పాలన.

వ్యవసాయం: వ్యవసాయం, ఆహారోత్పత్తి, మత్స్యపరిశోధన, పశుపోషణ, అడవులు, సహకారము, మార్కెటింగ్, బుణబాధానివారణ సహాయము.

ప్లానింగు, అభివృద్ధి: ఇందులో ఎకనమిక్స్, స్టాటిస్టిక్స్ విభాగాలు కూడా ఉన్నాయి.

ఆర్థికశాఖ;

న్యాయశాఖ;

పి. డబ్ల్యు. డి: అన్ని ఇంజనీరింగు శాఖలు యిందు విభాగాలుగా ఉంటాయి.

ఆరోగ్యశాఖ: వైద్యము, ప్రజారోగ్యము.

పరిశ్రమలు: పరిశ్రమలు, గనులు, గోడ్డు రవాణా, స్టేషనరీ, ముద్రణ, సంఘసంక్షేమము, కార్మిక వ్యవహారాలశాఖ; సంఘసంక్షేమము, కార్మిక వ్యవహారాలు, ధర్మనిధి సంస్థలు, గృహనిర్మాణము.

ఈ దిగువశాఖలు డైరక్టర్ల అధ్యర్యంలో ఉంటాయి.

వ్యవసాయము, పశుపోషణమత్స్య పరిశ్రమ, విద్య, (సాంకేతిక విద్యకు సహాయ డైరక్టరుకూడా ఉంటారు) రికార్డులు పరిశ్రమలు వాణిజ్యం, స్టేషనరీ, ముద్రణ,సంఘసంక్షేమం, స్త్రీజన సంక్షేమ, గిరిజనసంక్షేమం,(ప్రజారోగ్యం, యువధ్యం,వైద్యశాఖలు,ప్రభుత్వ సమాచారము. రెవెన్యూ: రెవెన్యూబోర్డు ఈ దిగువశాఖలు ఇన్ స్పెక్టరు జనరల్స్ ఆధ్వర్యంలో ఉంటాయి. రిజిస్ట్రేషన్ స్టాంపులు, ఖైదులు, పోలీసు, సైనిక సంస్థలు. ఈ దిగువశాఖలు కమిషనర్ ఆధ్వర్యంలో ఉంటాయి. కార్మిక శాఖ. రవాణాశాఖ సహకారసంఘాలు రిజిస్ట్రారుక్రింద, రోడ్డురవాణాశాఖ సూపరింటెండెంటుక్రింద ఉంటాయి.

ఈ దిగువ 9 మంది చీఫ్‌ఇంజనీర్లు ఉంటారు. ఇరిగేషన్, చీఫ్ ఇంజనీరు: అడిషనల్ చీఫ్ ఇంజనీరు ప్రజారోగ్యము చీఫ్ ఇంజనీరు, భవనాల చీఫ్ ఇంజనీరు రహదార్ల చీఫ్ ఇంజనీరు, విద్యుచ్ఛక్తి చీఫ్ ఇంజనీరు, నాగార్జున సాగర్ డాము చీఫ్ ఇంజనీరు, కొత్వాల చీఫ్ ఇంజనీరు.

ఆంధ్ర తెలంగాణాలలోని దేవదాయ ధర్మాదాయసంస్థలశాఖల విలీనం పూర్తిఅయ్యేవరకు, తెలంగాణాలోని దేవాదాయ మతాదాయసంస్థల నిర్వహణను, రెవెన్యూ బోర్డు చూస్తుంది.

రైతులుతోడ్పడాలి

కేంద్ర వ్యవసాయమంత్రి విజ్ఞప్తి

ఢిల్లీ, సెప్టెంబరు 10: ద్వితీయ ప్రణాళికలోని ఆహారలక్ష్య సాధనకు వ్యవసాయదారులు సహకరించాలని అఖిలభారతి రైతుల సమావేశానికి అధ్యక్షతవహిస్తూ కేంద్ర వ్యవసాయశాఖా మంత్రి శ్రీ పంజాబ్ రావ్ దేశ్‌ముఖ్ విజ్ఞప్తిచేశారు. ప్రథమ ప్రణాళికలో నిర్ణయించిన దానికన్నా ఇప్పుడు రెట్టింపు అభివృద్ధి కావాలనీ, ఆహార ధాన్యాల ఉత్పత్తి కేవలం దేశభక్తి, దాతృత్వమే కాదనీ, ప్రస్తుతం ఇది మనకు ఆర్థిక విషయానికి సంబంధించిందనీ ఆయన అన్నారు.

ఈ సమావేశానికి హాజరు కాలేకపోయిన కేంద్ర ఆహార శాఖామంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన సందేశం పంపారు. సాంకేతిక సహకార కార్యక్రమం ప్రకారం భారత ప్రభుత్వ సలహా దారుగా ఉన్న శ్రీ జార్జి విల్సన్ కూడా మాట్లాడారు.

విదేశీ పారిశ్రామిక విధానాల అనుకరణ

రామస్వామిఅయ్యర్ హితవు

బొంబాయి, సెప్టెంబర్ 11: "భారత దేశం, అమెరికా పారిశ్రామిక విధానాలను విచక్షణారహితంగా మక్కికి మక్కీ, అనుకరించటం తగదు" అని డాక్టర్ సి. పి. రామస్వామిఅయ్యర్ విక్టోరియా జూబిలీ సాంకేతిక విద్యాసంస్థలో స్నాతకోపన్యాసంచేస్తూ హెచ్చరించారు.

వీరింకా యిలా అన్నారు: "భారతి సంప్రదాయాలు, వారసత్వం, అమెరికా స్థితిగతులకు పూర్తి విరుద్ధం. భారతి రాజ్యాంగం యీ విషయంలో ఒక ప్రత్యేక పంథాను అనుసరించింది. యజమాని కార్మిక సంబంధాల విషయంలో అమెరికాకు, మనకు చాలా వ్యత్యాసం ఉన్నది. భారతి దేశంలోని వ్యాపారస్తుల ప్రాముఖ్యాన్ని మనం నిర్లక్ష్యం చేయగూడదు. చక్కని కట్టుబాటుతో నిర్మాణం అయిన మన వ్యాపార రంగం దక్షతతోను, చాకచక్యంతోను పని చేస్తున్నది. వారి సాంఘిక ఆశయాలను పారిశ్రామిక అభివృద్ధిని సమన్వయ పరచని పక్షంలో భారతదేశం ప్రస్తుత ప్రపంచ గమనంలో వెనుకబడక తప్పదు.

"ఆత్మార్పణకు వెనుదీయని ఉపాధ్యాయులు, వాయకులు, పారిశ్రామిక వేత్తలు, సాంకేతిక శాస్త్రజ్ఞులను తయారు చేయగల ఉత్తమ విద్యాభివృద్ధి ప్రణాళికలను మనం రూపొందించాలి. వీరు స్వప్రయోజనాలకు ప్రాకులాడక, 'సర్వేజనాస్సుఖినోభవంతు' లాంటి విశాల భావాలను ఆచరణలోనినవారై ఉండాలి."

"విద్యా విధానానికి ప్రాతిపదిక అయిన ప్రాథమిక, సెకండరీ విద్య ప్రధాన మైనది. అయితే విశ్వవిద్యాలయ సాంకేతిక విద్యలను అత్యధిక ప్రాముఖ్యం యివ్వవలసిన అవసరం ఉన్నది

"శ్రేయోరాజ్యస్థాపన ఆశయంగా గల ప్రజకు యీ విధమైన విద్యా ప్రణాళిక మొదటి మెట్టుగా భావించాలి.

"జాతీయ పథకాలు, ప్రణాళికలను బాధ్యతతో నిర్వహిస్తున్న రాజకీయ వేత్తలు ప్రపంచం యావత్తు ఇంజనీర్ల మయం గామారుతున్నట్లు గ్రహించారు. ఈ పథకాల ఆదరణకు సుశిక్షితులైన సాంకేతిక నిపుణులు అవశ్యకమని గూడా వీరు తెలుసుకున్నారు.

చైనా, రష్యాల ఉదాహరణ

"నవచైనా ఏటా 10 వేలమంది వివిధ శాఖలకు చెందిన ఇంజనీరు [illegible] చేస్తున్నది. అదే విధంగా రష్యా 80 వేల మంది ఇంజనీర్లకు శిక్షణ యిస్తున్నది. ఈ విషయాలను ఆవగాహన చేసుకునే పక్షంలో మన అభివృద్ధి ప్రణాళికల నిర్వహణ ఎంతో గురుతరమైంది, వీటిఆచరణకు ఎన్ని వేలమంది ఇంజనీరు అవసరం అయ్యేదీ బోధపడుతుంది. దేశాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి పొందించటానికి కొందరు ప్రతిఘటించ వచ్చును. కొలములు, దూరము పూర్తిగా కుంచించుకొనిపోయి, పోటాపోటీలు పడుతున్న నేటి ప్రపంచంలో ఏ జీవం అయినప్పటికీ ఏకాంగంగా మనటం అసంభవం. ఈ పరిస్థితులలో నలుగురితో బాటు భారతదేశం గూడా అన్ని తరహాల పరిశ్రమలను శీఘ్రంగా అభివృద్ధిపరచి ప్రజల జీవనస్థాయిని పెంచకతప్పదు.

ఆధ్యాత్మిక బోధన

నైతిక, ఆధ్యాత్మిక దర్శనాలను త్రోసిరాజన్న కేవల విజ్ఞాన,

విజయనగరం మహారాజ కళాశాల ఉన్నత పాఠశాల సకలార్థ సాధక భవనానికి విద్యాశాఖ డైరెక్టరు శ్రీ డి. యస్. రెడ్డి ప్రారంభోత్సవం చేశారు.



మహారాజ కళాశాల జాతీయరక్షణ విద్యార్థి దళాలను విద్యాశాఖ డైరెక్టరు శ్రీ డి. యస్. రెడ్డి తనిఖీ చేశారు.



పంచేను సంఘ కార్యక్రమాలపై ఈ నెల 7 వ తేదీన నలుగురు పార్లమెంటు సభ్యులు కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్‌తో సంప్రదించారు.

'అభ్యుదయ సాహితి' తొలి ప్రచురణ "మొదటి మెట్టు" ఆవిష్కరణ మహోత్సవంలో పాల్గొన్నవారు: క్రింద (ఎడమనుంచి) శ్రీ పి. వి. యల్. నారాయణ, శ్రీ పెన్మరాజు రామకుబ్బారావు, శ్రీ అశేటి వెంకటకృష్ణారావు, కుర్చీలలో శ్రీ బి. వి. రాఘవమూర్తి, శ్రీ అత్తిలి సూర్యనారాయణ, శ్రీ దిసమర్తి సీతారామస్వామి, శ్రీ కొండూరి నరసింహం (ఉగ్రశ్రీ) శ్రీ దంతులూరి సుబ్బరాజు, నిలుచున్నవారు: శ్రీచిట్టిబాబు, శ్రీ అంజనేయులు, శ్రీ కొత్తరాజు వీరరాఘవరావు, శ్రీ కె. వి. యస్. సూర్యనారాయణరాజు, శ్రీ కొలి సూర్యనారాయణరావు, శ్రీ కొంగర్ల వెంకటేశ్వరరావు, శ్రీ ప్రభల సత్యనారాయణమూర్తి.

విశాఖపట్టణం రవీంద్ర పరిషత్తు వార్షికోత్సవాలు.

[illegible] జిల్లాలో బాపట్ల తాలూకా భారత్ సేవక సమాజ్ కార్యకర్తల సభ జరిగింది: శ్రీ నుంగులు బాలిన సుబ్బయ్యచౌదరి, శ్రీ ప్రగడ కోటయ్య, కల్లూరి చంద్రమౌళి, శ్రీ జాగర్లమూడి చంద్రమౌళి, శ్రీ బాచిన సుబ్బారావు, శ్రీ యడమ చెన్నయ్య, శ్రీ చుండి రామమూర్తి.

భీమా ఉద్యోగుల నూతన వేతనాలు

సిబ్బంది సంఘాల అసంతృప్తి

ఢిల్లీ, సెప్టెంబరు 10: భీమా సంస్థలోని గుమస్తా, పర్యవేక్షకాది ఉద్యోగాలకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన నూతన వేతనాలపట్ల భారతీయ భీమా జీవితభీమా ఉద్యోగుల సంఘాలు అసంతృప్తిని తెలియజేశాయి. దేశంలోని భీమా ఉద్యోగులలో అత్యధికులు ఈ రెండు సంస్థలలో సభ్యులుగా ఉన్నారు.

నూతన వేతనాలపై దర్శించడానికి ఈ రెండు సంఘాల ప్రతినిధులను ప్రభుత్వం ఆహ్వానించింది. ఈ జీతాలు ఉద్యోగులకు ఎంతమాత్రం ఆమోదం కావనీ, భీమా ఉద్యోగులకు కనీసం రిజర్వుబ్యాంకు జీతాలనైనా ఈయవలసిందనీ వీరు కోరారు. ఈ విషయంలో తీసికోవలసిన చర్యను ప్రస్తుతం బొంబాయిలో సమావేశం అవుతున్న భారతీ భీమా ఉద్యోగసంఘ కార్యవర్గం రూపొందిస్తుంది.

నూతన వేతనాలు ఉద్యోగుల అవసరాలు తీరడానికైనా చాలవని భీమా ఉద్యోగసంఘ కార్యదర్శి శ్రీ పి. యస్. భోస్ అన్నారు. ఈ జీతాలు చాలా అసంతృప్తిగా ఉన్నాయనీ, పరిహార భత్యం విషయంలో బంట్రోతులను కూడ తక్కువ ఉద్యోగులమాదిరే చూడాలనీ జీవితభీమా ఉద్యోగ సంఘ అధ్యక్షుడు శ్రీ ఆర్. ఎ. అన్నారు.

ఈ ఉద్యోగులకు నిర్ణయించిన వేతనాలు ఈ విధంగా ఉన్నాయి. గుమస్తాలకు రు 55 నుంచి 220, అసిస్టెంట్స్‌కు సెక్షన్ హెడ్స్, హెడ్ క్లర్క్స్, టైపిస్ట్ గ్రాఫర్లకు 90 నుంచి 300, సూపరింటెండెంటులకు 200 నుంచి 500, డ్రైవరకు 60 నుంచి 90, దపరీలకు 40 నుంచి 70, స్వీపర్‌కు 26 నుంచి 60, సిపాయి, సబ్ సిపాయి, హామాల్, హెడ్ పూయన్, లిఫ్ట్ మెన్‌కు 30 నుంచి 60 రూపాయలు జీతం ఇస్తారు. 51 రూపాయలకు తక్కువ జీతం కలవారికి కొంత వసతి, 501 రూపాయలు తక్కువ సంపాదించేవారికి ఎనభై రూపాయలు కరువుభత్యం ఇస్తారు. మద్రాసు, బొంబాయి, కలకత్తా, కాన్పూర్, ఢిల్లీ నగరాలలోని ఉద్యోగులకు నగరభత్యం కూడా ఇస్తారు. సూపరింటెండెంట్‌కు రు 50, అసిస్టెంట్స్‌కు, గుమాస్తాలకు రు 20 తక్కువ హోదాలకు రు 5 ఇస్తారు. పెద్దపట్టణాల జనాభా నమోదించిన ఇతర పట్టణాలలో ఉద్యోగులకు క్రమంగా ఇరవై, పది, ఐదురూపాయలు నగరభత్యం ఇస్తారు. 15 నెలల జీతాలకు మించకుండా ఉద్యోగంచేసిన ప్రతి సంవత్సరానికీ ఒక నెల జీతంవంతున గ్రాటుయిటీ ఇస్తారు. కొలువు ఇతర నిబంధనలు, పనిచేసేకాలం అన్నీ ఇతర ప్రభుత్వోద్యోగుల వాటిలాగానే ఉంటాయి. భవిష్యత్తులో జోనసులకు వ్యవస్థ చెప్పుతారు. కాని దీనికిముందు ఉద్యోగుల సౌకర్యాలను 1957 సంవత్సరం పూర్తికాకుండా పరిశీలిస్తారు.

అమెరికా పెద్ద టాంకర్లు సిద్ధం

వాషింగ్టన్, సెప్టెం 11: మధ్యప్రాచ్య పరిస్థితి విషమిస్తే, పెట్రోల్ రవాణాకు అట్లాంటిక్ దాటి ప్రయాణించడానికి పెద్ద టాంకర్ నౌకలను అమెరికన్ ప్రభుత్వం సిద్ధం చేసింది.

ఆంధ్ర శాసనసభ సమావేశం

కర్నూలు, సెప్టెంబరు 10: ఆంధ్ర శాసనసభ కడపటి సమావేశం యీ నెల 24 వ తేదీన జరుగుతుందని, సభా సచివాలయం యీ సాయంత్రం ప్రకటించింది.

రాజమండ్రిలో త్రిభువన విజయం

ఉపన్యాసాల పోటీ

రాజమండ్రి, సెప్టెంబరు 10. భారతీ సంస్కృతి సభ ప్రధాన కార్యదర్శి శ్రీ రంగ శంకర శాస్త్రి యిలా వ్రాస్తున్నారు.

"భారతీ సంస్కృతి సభ చతుర్థ వార్షికోత్సవ సందర్భమున అక్టోబరు 14 తేదీ ఉదయం "త్రిభువన విజయసభ" ఏర్పాటు చేసుకున్నాము. ఇందులో రాజనరేంద్రుడు-కవిత్రయుల చరిత్ర, రెడ్డి రాజులపరిపాలన-శ్రీనాథకవిచరిత్ర అను విషయములపై ఉపన్యాస పోటీలు ఉంటాయి. ఏ ఒక్క విషయముపైనైనా పోటీలో పాల్గొనదలచినవారు తమతమ అర్హతలు పూర్తి చిరునామాతో దరఖాస్తులను కార్యదర్శికి సెప్టెంబరు 25 లోగా అందేటట్లు పంపాలి. కార్యదర్శినుండి అనుమతి పత్రాలు పొందినవారు యీ పోటీలలో పాల్గొనడానికి అర్హులు. ఉత్తమ ఉపన్యాసకులుగ నిర్ణీతులయిన వారికి సువర్ణ పతకము భారతీ సంస్కృతి సభలిరువురు బహూకృతి లభించును.

భారతీ సంస్కృతి సభలు అక్టోబరు 5 నుండి 14 వరకు రాజమండ్రిలోని శ్రీ గౌతమీ గ్రంథాలయములో ఏర్పాటుచేయబడినవి.

ఢిల్లీ, సెప్టెంబరు 10: వెనుకబడిన తరగతుల, పశుల సవరణ బిల్లును కొద్ది సవరణలతో లోక్ సభ ఆమోదించింది. ఈ బిల్లు ప్రకారంపై తరగతుల అజాబితాలో క్రొత్త కులాలను కూడా చేర్చడానికి అవకాశం కలిగింది.

పశువులవ్యాధి నిర్మూలన

కృష్ణ ఉత్తరప్రాంతంలో పథకం అమలు

కర్నూలు, సెప్టెంబరు 10: కృష్ణా జిల్లా ఉత్తరప్రాంతంలో పశువులకు పాదుపువ్యాధి నిర్మూలించే ప్రారంభ పథకాన్ని అమలు జరపడానికి ప్రభుత్వం మంజూరుచేసింది. ఇప్పటికే పథకం కృష్ణకు దక్షిణప్రాంతంలో అమలు జరుగుతున్నది.

పశ్చిమ గోదావరిజిల్లా గోపన్నపాలెంలో, సబ్బులకుర్రేమ ప్రారంభించడానికి కూడా ప్రభుత్వం మంజూరుచేసింది.

కృష్ణాజిల్లా ఆయుర్వేద వైద్య మహాసభ

విజయవాడ, సెప్టెంబరు 9: కృష్ణాజిలా ఆయుర్వేదవైద్యులు, శ్రీ దాస్యం వెంకటరామానుజసూరి అధ్యక్షతన సమావేశమై ఈ నెలలో, కృష్ణాజిల్లా ఆయుర్వేద వైద్య మహాసభ జరపడానికి, ఆహ్వాన సంఘాన్ని యేర్పాటు చేశారు. ఆ సంఘానికి అధ్యక్షుడు శ్రీ మరుపిళ్ళచిట్టి, ఉపాధ్యక్షుడు శ్రీ దాస్యం వెంకట రామానుజసూరి, శ్రీ పత్యేల నరసింహబాబు పాత్రుడు, కార్యదర్శి శ్రీ కవిరాజమోహన్ సహాయ కార్యదర్శులు: శ్రీ ఎ. వాగభూషణం, శ్రీ మురారి చలపతిరావు, శ్రీ షేక్ బాబు సాహెబ్, శ్రీ పి. సత్యనారాయణ పాత్రుడు కార్యవర్గ సభ్యులు: శ్రీయుతులు మువ్వగేని వెంకటరామయ్యచౌదరి, బత్తిన వీరరాఘవయ్యగుప్త, గుడివాడ పేరరాజు, మాజేటి వీరరాఘవరావు, హనుమాల శెట్టి శ్రీరాములు, బి. అప్పలనరసింహం పాత్రుడు, పిళ్ళా అప్పలనరసయ్య పాత్రుడు, డి. రామకృష్ణరావు, బి. వెంకయ్యనాయుడు, ఇ. అప్పారావు పాత్రుడు, అవసరమైతే మరికొందరిని చేర్చుకొనడానికి కార్యవర్గానికి అధికారం మిచ్చారు.

శ్రీ కవిరాజమోహన్, యిటీవల జరిగిన ఆయుర్వేదాభివృద్ధి కార్యక్రమాలను, ప్రభుత్వంనుండి యింకా పొందవలసిన కనీసపు కోర్కెలను వివరించారు. సభలో శ్రీయుతులు మల్లెల శోభనాచల చక్రవర్తి, షి. రామకృష్ణారావు, బి. ఎస్. ఎ. పాత్రుడు, పిళ్ళా అప్పారావు పాత్రుడు మొదలైనవారు మాట్లాడారు.

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd, by S. Radha Krishna, at The Andhra Patrika Press, No. 6 & 7 Thambu Chetty St., Madras-1. Editor S. Sambhu Prasad.